ప్రైవేట్ లిమిటెడ్ (?)
కడప -అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 27 నవంబర్ 2025

## భారత్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సంవిధాన దినోత్సవం

బి కొత్తకోట నవంబర్ 26 ప్రభాతవార్త :

బి కొత్తకోట నగర పంచాయతీలో ని మా భారత్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో బుధవా రం సం విధాన దినోత్స వం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ రెడ్డి శేఖర్ హాజరై విద్యార్థులకు సంవిధాన దినోత్స వం విశేషాలను అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శన లు అద్భుతంగా నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. మా భారత్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో విధాన దినోత్స వం నిర్వహించి విజయవంతం చేయడంలో పాఠశాల యాజమాన్యం, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ముగిసిన బాస్కెట్‌బాల్ పోటీలు

విజేతలుగా క్రిష్ణా, అనంతపురం జట్లు



విజేత జట్లుకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

మదనపల్లె, నవంబర్ 26 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ మండలంలోని సిటిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి 69వ స్కూల్‌గేమ్స్ బాస్కెట్‌బాల్ పోటీలు బుధవారం ముగిశాయి. విజేతలుగా క్రిష్ణ, అనంతపురం జట్లు నిలిచాయి. బాలుర ఫైనల్ స్కోర్ అనంతపురం, ఈస్ట్‌గోదావరి జట్లు తలపడగా అనంతపురం జట్టు గెలుపొందింది. బాలుర విభాగంలో మొదటిస్థానం అనంతపురం, ద్వితీయస్థానం ఈస్ట్‌గోదావరి, తృతీయస్థానం చిత్తూరుజట్టు నిలిచాయి. బాలికల విభాగంగా క్రిష్ణా, ఈస్ట్‌గోదావరి మద్య జరిగిన ఫైనల్ పోటీల్లో క్రిష్ణా జట్టు మొదటిస్థానం కైవసం చేసుకొంది. ద్వితీయస్థానం ఈస్ట్‌గోదావరి, తృతీయస్థానం చిత్తూరుజట్టు నిలిచింది. హోరాహోరీగా జరిగిన ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లుకు ప్రదానోపాద్యాయులు చంద్రశేఖర్, అబ్జర్వర్ వర్మ, ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి డాక్టర్ ఎస్.బాబు, స్కూల్‌గేమ్స్ జిల్లా కార్యదర్శి నాగరాజు క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంల ఆర్గనైజింగ్ కార్యదర్శి నరేష్‌బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, అషిప్, రియాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మదనపల్లె జిల్లాకు ముఖ్యమంత్రి ఆమోదం

### పట్టణంలో వెల్లువెత్తిన సంబరాలు.. జిల్లా కోరిక నెరవేరిన ప్రజల ఆకాంక్ష

మదనపల్లె, నవంబర్ 26 ప్రభాతవార్త :

ఎంతో చరిత్ర కలిగిన మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆమోదం తెలపడం జరిగింది. దీంతో బుధవారం పట్టణంలో కూటమి పార్టీ నాయకులు, ప్రజాసంఘాలు పెద్దఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు జరిపారు. తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ సర్కిల్‌లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరిపారు. బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, జనసేన నాయకులు దారం అనిత, బిజెపి ఎల్లంపల్లి ప్రశాంత్, టిడిపి నాయకులు పాల్గొని సంబరాలు జరిపారు. బెంగుళూరు రోడ్డులోని అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద బాస్ ఆధ్వర్యంలో జిల్లా సాధన సమితి కన్వీనర్ పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. మదనపల్లె రెవెన్యూ డివిజన్ ప్రజల జిల్లా కోరిక ఎట్టకేలకు నెరవేరింది. నెల రోజుల క్రితం రెవెన్యూశాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన సచివాలయంలో జిల్లాల ప్రకటనకు సంబంధించి సమావేశం నిర్వహించారు. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసిఎల్ ఇన్‌చార్జ్ సాయిప్రసాద్ జిల్లాల ప్రకటనపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో ప్రెజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో మదనపల్లెతో పాటు మార్కాపురాన్ని కూడా జిల్లాగా ప్రకటించేందుకు సమావేశంలో ప్రెజెంటేషన్ ఇచ్చారు. మదనపల్లె జిల్లాతో పాటు పీలేరును రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించేందుకు కూడా మంత్రివర్గ ఉపసంఘం వెల్లడించింది. రెండు రోజుల క్రితం మంత్రివర్గ ఉపసంఘం నివేదికలను ముఖ్యమంత్రికి సమర్పించగా ఎట్టకేలకు ముఖ్యమంత్రి మదనపల్లెను జిల్లాగా ప్రకటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మదనపల్లె జిల్లాలో పీలేరు, తంబళ్ళపల్లె, పుంగనూరు,



మదనపల్లె పట్టణం



సంబరాలు జరుపుకొంటున్న దృశ్యం

మదనపల్లె నాలుగు నియోజకవర్గాలు కలిపేలా చర్యలు తీసుకొన్నారు. ఈ మేరకు ప్రతిపాదనల కూడా సిద్ధం చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో ఉన్న పుంగనూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలు రాయచోటి డివిజన్‌లోని పీలేరు, గుర్రంకొండ, కలకడ, కెవి.పల్లిలను కూడా మదనపల్లె జిల్లాలో కలిపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మదనపల్లె రెవెన్యూ డివిజన్‌లో 11మండలాలు ఉండగా జిల్లా ప్రకటన దృష్ట్యా మిగిలిన మండలాలు విలీనం చేయడం పట్ల మదనపల్లె జిల్లా పరిధిలో 21మండలాలు ఏర్పడనున్నాయి. మదనపల్లెకు బ్రిటీష్ పరిపాలన కాలం నుంచి ఎంతో పేరు ప్రఖ్యాత ఉంది. అప్పటిలోనే మదనపల్లెను ఆసియాఖండంలోనే అతిపెద్ద రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేశారు. గతంలో 31మండలాలు మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండేవి. మదనపల్లెకు రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. వందేళ్ళ క్రితం రాయలసీమలోనే తొలి డిగ్రీ కళాశాలగా బిటి కళాశాలను డాక్టర్ అనిబిసెంట్ నిర్మించడం జరిగింది. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ మదనపల్లె బిటి కళాశాలలోనే జనగణమనను బెంగాలి బాష నుంచి ఆంగ్లలోకి అనువదించడం జరిగింది. ఇక ప్రపంచ తత్తవేత్త జిడ్డుక్రిష్ణమూర్తి ఇక్కడే జన్మించారు. క్షయవ్యాధి నివారణ కోసం వందేళ్ళ క్రితం ఏర్పాటు చేసిన ఆరోగ్యవరం ఆసుపత్రి కూడా మదనపల్లెలో ఉండడం ప్రపంచంలోనే గుర్తింపు వచ్చింది. బ్రిటీష్ పరిపాలనా కాలంలోనే మదనపల్లెలో అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలకు విశాలమైన స్థలాల్లో ప్రభుత్వ భవనాలను నిర్మించారు. అన్ని హంగులు ఉన్నా మదనపల్లెను ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం జిల్లాగా చేస్తుండడం పట్ల మదనపల్లె ప్రజలు హర్షిస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకొంటున్నారంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా హర్షం వ్యక్తం చేశారు.

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన దేశాన్ని

## ఒక తాటిపై నడిపిన ఘనత మన రాజ్యాంగానికే దక్కుతుంది

- జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్

కడప క్రైం, నవంబరు 26, ప్రభాతవార్త:



76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా ఓలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకొని వారి త్యాగాలను ఈ సందర్భంగా వివరించారు. అనంతరం కార్యాలయ అధికారులు, సిబ్బందితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశాన్ని ఒక తాటిపై నడిపే రాజ్యాంగం మనది. రాజ్యాంగం అనేది కేవలం గ్రంథం కాదు 125 కోట్ల భారతీయుల ఆత్మ. భారతీయ జీవన గమనాన్ని ప్రతిబింబించే విలువైన సాధనం మరియు మార్గమన్నారు. నవంబరు 26న జ్ఞాపకం చేసుకుంటూ ప్రతి ఏటా సంవిధాన్ దివస్ పేరిట రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటామన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) కె.ప్రకాష్‌బాబు, అదనపు ఎస్పీ (ఏఆర్) బి.రమణయ్య, ఆర్ఐ శ్రీశైలరెడ్డి, డీపీవో ఏవో కె.వి.రమణ, బి సూపరింటెండెంట్ శ్రీనివాస నాయక్, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, డీపీవో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలు

కడప క్రైం, నవంబరు 26, ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో పోలీసు అధికారులు, సిబ్బంది బుధవారం మహిళా భద్రత(ఉమెన్ సేఫ్టీ)పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో మహిళల భద్రత, మరియు పోక్సో (పీఓసీఎస్ఓ) చట్టం ప్రాముఖ్యత గురించి వివరించారు. బాలికలు ఎదుర్కొంటున్న మానసిక శారీరక వేధింపుల పట్ల జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో వివరించారు. సైబర్ క్రైం, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ భద్రత తదితర వాటిపై అవగాహన కల్పించారు. చిన్న వయసులో జరిగే బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై వారికి ఉదాహరణలతో వివరించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. డయల్ 100/112(అత్యవసర సహాయం), చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ), గృహహింస 181, మహిళల వేధింపులు 1091, సైబర్ నేరాల టోల్‌ఫ్రీ 1930, సైబర్ మిత్ర నంబర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రకృతి సాగుతో.. ఆరోగ్య భాగ్యం..!

కడప : నవంబర్ 26, ప్రభాతవార్త

ఉద్యాన పంటలు సాధారణ పంటలతో పోలిస్తే ఎంతో లాభదాయకమైనవని, తక్కువ మట్టిలో అధిక దిగుబడి సాధించగలవని వ్యవసాయ నిపుణులు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు జిల్లా రైతుల్లో అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రైతన్నా.. మీకోసం" కార్యక్రమంలో భాగంగా.. బుధవారం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోని మండలాల్లో ఏర్పాటు చేసిన చేసిన రైతు సమావేశాల్లో.. వ్యవసాయం, ప్రకృతి సేద్యం, సహజ సాగు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో.. ప్రకృతి వ్యవసాయం, ఉద్యాన పంటల సాగుపై అవగాహన కల్పించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం సహజ పద్ధతుల్లో ఉద్యాన పంటల సాగుబడి అభివృద్ధితో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి సాగుబడి ద్వారా అనేక కార్యక్రమాలను చేపడుతోంది. మరోవైపు నర్సరీల ఏర్పాటు, సబ్సిడీలు, మైక్రో ఇరిగేషన్ పథకాలు, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు సహకారం వంటి చర్యలతో ఉద్యానవన శాఖ రైతులకు అండగా నిలుస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో పండ్లు, పూవులు, కూరగాయలు, పసుపు, ఉల్లిగడ్డలు మసాలాలు వంటి ఉద్యాన పంటలకు ఉన్న భారీ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎగుమతుల అవకాశాలను కూడా అందిస్తుందని వివరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం సహజ పద్ధతుల్లో ఉద్యాన పంటల సాగుబడి అభివృద్ధితో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి సాగుబడి ద్వారా అనేక కార్యక్రమాలను చేపడుతోంది. మరోవైపు నర్సరీల ఏర్పాటు, సబ్సిడీలు, మైక్రో ఇరిగేషన్ పథకాలు, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు సహకారం వంటి చర్యలతో ఉద్యానవన శాఖ రైతులకు అండగా నిలుస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో పండ్లు, పూవులు, కూరగాయలు, పసుపు, ఉల్లిగడ్డలు మసాలాలు వంటి ఉద్యాన పంటలకు ఉన్న భారీ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎగుమతుల అవకాశాలను కూడా అందిస్తుందని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. సీఎన్ఎస్ఎఫ్ డిపిఎం ఎస్.వి. ప్రవీణ్ కుమార్, ఆర్ వైఎస్ఎస్ థీసిస్ లీడర్ సురేష్ బాబు, మాస్టర్ ట్రైనర్లు ప్రతాప్, భాస్కర్ రెడ్డి ఆర్.ఎస్.కె. విఎఎ కిషోర్ నాయక్, విఎల్ ఏ హుసేన్ మహమ్మద్, ఐసీఆర్ పి నరసింహ, ఎఫ్ఎస్ బుజ్జి బాబు, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

### అంతర పంటలు ఇలా...

తోటల సాగు అంటే కేవలం మామిడి, జీడి, కొబ్బరి మాత్రమే కాకుండా జామ, సీతాఫలం, నిమ్మ, నేరేడు, రేగు, మునగ, గులాబీ, మల్లెపూల సాగు, ఆయుర్వేద, సుగంధ తైల మొక్కల సాగు చేయవచ్చు. ఈ పంటలు తక్కువ నీటితో పెరిగే సామర్థ్యం కలిగి.. బీడు భూములకు ఎంతో అనువుగా ఉంటాయి. పదే పదే నాట్లు వేసుకునే అవసరం



లేకుండా చాలా ఏళ్ల వరకు ఆదాయం వస్తుంది. వార్షిక పంటలు వేశాక ఆదాయం రావడానికి రైతుకు సమయం పడుతుంది. దీని నుంచి బయటపడేందుకు కూరగాయలు, బొప్పాయి, అరటితోపాటు పసుపు, అల్లం వంటి అంతర పంటలను పండిస్తే అదనపు ఆదాయం పొందవచ్చు. తోటల సాగు వలన గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. మొక్కల పెంపకం, కోత, నిల్వ, విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్ వంటి వివిధ దశల్లో ఉపాధి లభిస్తుంది.

### ప్రకృతి సాగులో ఉద్యాన పంటలకు ఆదరణ

కాగా ఉద్యాన పంటల సాగుకు అనూహ్యమైన ఆదరణ లభిస్తోంది. పూల తోటలల్లో చేమంతి, గులాబీ, లిల్లీ, మల్లె, కనకాంబరం, బంతిపూల పూలను విస్తృతంగా సాగు చేస్తున్నారు. పండ్ల తోటల పరంగా చుస్తే.. వేలాది ఎకరాల్లో మామిడి, అరటి, చీనీ, బొప్పాయి, సపోటా వంటి పంటలు కూడా విస్తృతంగా సాగుచేస్తున్నారు. అలాగే వేలాది ఎకరాల్లో ఉల్లి, మిర్చి, ధనియాలు, పసుపు మొదలైన మసాలా (స్పైసెస్)పంటలు విస్తృతంగా సాగులో ఉన్నాయి. బహుళ పంటలను సాగులోకి తెచ్చి.. తక్కువ ఖర్చుతోనే.. రసాయనాలు లేని.. సహజ విధానాల్లో సాగు చేయడం వంటి అంశాలపై రైతుల్లో విస్తృత అవగాహన పెంచే కార్యక్రమాలను పెంపొందించడం జరుగుతోంది.

ఆయా పంటల్లో రసాయనాలు లేని సహజసిద్ధమైన జీవ ఉత్ప్రేరకాలైన ఘన, ద్రవ జీవామృతాలు, విత్తనశుద్ధి కోసం బీజాఅమృతం, అలాగే పురుగుల ఉధృతిని తగ్గించడం కోసం.. బ్రహ్మాస్త్రం, నీమాస్త్రం, దశపపర్ని కషాయం, పంట పెరుగుదలకు చేప బెల్లం ద్రావణాలు, కోడిగ్రుడ్డు నిమ్మరసం ద్రావణాలు మొదలైన అమైనో యాసిడ్ లను పంటల సస్యరక్షణలో వాడుతున్నారు. దీంతో రైతులు అన్ని విధాలా లాభసాటిగా ముందుకు సాగుతున్నారు. వ్యవసాయంలో వ్యయాన్ని తగ్గిస్తూ తలసరి ఆదాయాన్ని అందుకుంటూ.. ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

## రైతన్న మీకోసం ఆకస్మిక తనిఖీ

సంబేపల్లి నవంబర్ 26: ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలోని పంచ సూత్రాల అమలుతో రైతుల ఆర్థిక అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం సంబేపల్లి మండలం మూటకట్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్... జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా జరుగుతున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో పంచ సూత్రాల అమలు మరియు అవగాహన కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రాయచోటి మండలం ఇందుకూరు పల్లిలలో జరుగుతున్న పంచ సూత్రాల అవగాహన కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రివర్యులు రైతన్న మీకోసం అనే కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని ఈ కార్యక్రమంలో పంచ సూత్రాలపై అవగాహన, పాడి పశువుల పెంపకం ఎరువుల వాడకాన్ని తగ్గించడం తృణధాన్యాల వైపు రైతులను మళ్ళించడం పై రైతులందరికీ అవగాహన కల్పిస్తున్నారు అన్నారు. రైతులతో మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు మరియు సిబ్బంది అమలు చేస్తున్నారా లేదా రుణ ధాన్యాలు పశువుల పెంపకం ఎరువుల వినియోగాన్ని తగ్గించడం పై అవగాహన కల్పిస్తున్నారా లేదా వంటి పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ప్రశ్నలకు స్పందించిన రైతులు తమకు పశువులు అందించగలిగితే తమకు ఉపయోగకరంగా ఉంటుందని తెలపగా దీనిపై వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జిల్లా వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేలకొరిగిన అరటి రైతు బ్రతుకులు

పులివెందుల నవంబర్ 26, ప్రభాత వార్త :



వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతన్నల జీవనం బంగారు బాటలాగా సాగితే కూటమి ప్రభుత్వ పాలనలో రైతన్నల దుస్థితి అట్టడుగు స్థాయికి చేరుకుంది అని అరటిపంట చెట్టు మీదనే మాగి కుళ్లిపోతూ నెలపాలు అవడంతో రైతన్నల జీవితాలు నేలకొరుగుతు న్నాయనీ ,రైతన్నల ధరీకి కూడా గిట్టుబాటు ధర చేరడం లేదు, రెండు సంవత్సరాలు పాలన పూర్తి అయిన ఇన్పుట్ సబ్సిడీ , ఉచిత బీమాల ఊసే లేదని తీరు మారకపోతే రైతులతో కలిసి ఉద్యమం చేస్తామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం రెండవ రోజు పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి తో కలిసి అరటి పంటను పరిశీలిం చారు.ఈ సందర్భంగా రైతులను అడిగి పంట నష్టాలను తెలుసుకున్నా రు.అరటి పంటను కొనుగోలు చేసే వ్యాపారులు ముందుకు రావడం లేదు అని అరటికాయ లు కోయడానికి అయ్యే ఖర్చు కూడా రావడం లేదు అని రైతులు మాజీ సీఎంకు వారి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2024లో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్ యూనిట్ ఏర్పాటు చేయడం జరిగిందని కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందని వాటిని ఆచరణలోనికి తీసుకురాక పోవడం దారుణమని అన్నారు. ఈ క్రాప్ చేసి వైసీపీ ప్రభుత్వంలో 84 లక్షల మందికి ఉచిత పంట బీమా కట్టడం జరిగిందని, ప్రస్తుతం 18 లక్షల మంది మాత్రమే బీమా కట్టుకోవడం జరిగింద న్నారు. రైతులు వేసిన పంటలకు ఈక్రాప్ చేసే పరిస్థితి కూడా లేదన్నారు. పెట్టుబడి సాయం 13500 లు ప్రతి ఏటా రైతులకు పంటల సాగుకు ఉపయోగ పడేలా క్రమం తప్పకుండా జమచేసే వాళ్ళమని ఇప్పుడు అలా లేదన్నారు. దేశంలోనే ఎగుమతులు చేస్తున్న ప్రాంతం గా అవార్డును సహితం పొందిన ఘనత వైసీపీ ప్రభుత్వందేనన్నారు. వైసీపీలో ప్రభుత్వంలో అరటి పంటకు టన్ను రూ. 30000 ఉండేదని ప్రస్తుతం రూ .2000 కూడా అడిగే వారు లేదన్నారు. దళారులతో ప్రభుత్వం కుమ్మక్కై రైతులకు గిట్టుబాటు ధరలు లేకుండా చేయడం జరిగింది అన్నారు. విద్యార్థులకు వసతి దీవెన, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి ఏవి అమలు చేయలేదన్నారు. కొత్త పెన్షన్లు ఇవ్వకపోవడమే కాకుండా ఐదు లక్షల పెన్షన్ల లను తొలగించడం జరిగింది అన్నారు. మెడికల్ కాలేజీ లను ప్రైవేటు వ్యక్తులను అమ్మి వేయడం జరుగుతుందన్నారు. జాయింట్ కలెక్టర్ ద్వారా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించామని కూటమి ప్రభుత్వంలో ఎవరు సంతో షంగా లేరని, త్వరలో ప్రజలు చంద్రబాబును గద్దె దింపడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి, వైసీపీ ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, వైసిపి నాయకులు బలరాం రెడ్డి, కౌన్సిలర్లు కోడి రమణ, మహేశ్వర్ రెడ్డి, రైతులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.

చిట్వేలి, నవంబర్ 26, ప్రభాతవార్త:



భారత రాజ్యాంగం 76 వ దినోత్సవ వేడుకలను స్థానిక ఉన్నత పాఠశాలలో హెచ్ఎం దుర్గరాజు ఆధ్వర్యంలో, బాలుర వసతి గృహంలో వార్డెన్లు హరి ప్రసాద్, సుబ్బరాజు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.395 ఆర్టికల్స్,22 భాగాలు, 8 షెడ్యూల్స్ కలిగి, ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగమైన భారత రాజ్యాంగం 1949 జనవరి 26 న అమలు లోకి వచ్చిందన్నారు. హక్కులతో పాటు ప్రతి వ్యక్తి నిర్వర్తించవలసిన విధులను గుర్తు చేశారు.దేశ సమగ్రతకు, సమైఖ్యతకు రాజ్యాంగం ఎంతో కీలకమన్నారు. భారత ప్రజాస్వామ్య మూలస్తంభమైన రాజ్యాంగ స్ఫూర్తిని, మోలిక విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉన్నదని గుర్తు చేశారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు అనూష ప్రవీణ్, మధు, మల్లేశ్వరమ్మ రాజ్యాంగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.బాలుర వసతి గృహంలో 2025-26 ఏడాదికగాను సహాయ సాంఘీక సంక్షేమ అధికారి ఎంవి సుబావతి ఆధ్వర్యంలో వార్డెన్లు విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, విశ్వనాథం,నవీన్ కుమార్,సుహాసిని,ప్రవీణ్ కుమార్, మధు, అనూష,నాగమల్లేశ్వరమ్మ, సుభాష్ చంద్రబోస్,విజయలక్ష్మి,కళావతి, నాగలక్ష్మమ్మ తదితరులు,విద్యార్థులు మరియు బాలుర వసతి గృహం విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ట.

కె.వి పల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:

గర్నీ మిట్ట పంచాయతీ పరిధిలోని మల్లరపు వాండ్లపల్లి గ్రామంలో సుబ్రహ్మణ్యం స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. గ్రామంలోని భక్తుల సమక్షంలో నిర్వహించిన ఈ వేడుక ఆధ్యాత్మిక శోభతో సాగింది. విగ్రహ ప్రతిష్టకు ముందు సుదీర్ఘంగా వైదిక పండితుల చేత శుద్ధిపుణ్యాహవాచనాలు, గణపతి హోమం, రుద్రాభిషేకం, మండపాలంకరణ వంటి పూజావిధులు నిర్వహించారు. తరువాత సుబ్రహ్మణ్యం స్వామి విగ్రహాన్ని మంత్రోచ్చారణల మధ్య ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను నిర్వాహకులు ఎంఆర్సి నాయుడు, పూర్ణ శంకర్ నాయుడు శ్రద్ధగా నిర్వహించారు. గ్రామస్తులు ఎంజీవి రమణ, వీర రాఘవులు, రాధాకృష్ణ, నాగ ప్రసాద్, వేణుగోపాల్ నాయుడు, శ్రీనివాసులు నాయుడు సహా పలువురు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో శాంతి, ఐక్యతకు దోహదం చేస్తాయని అభిప్రాయపడ్డారు. ప్రతిష్ట అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని సువిశాలమైన భక్తి భావంతో స్వామివారి దర్శనం చేసుకున్నారు.

## సీఎం, డిప్యూటీ సీఎం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

జిల్లా కేంద్రం జేఏసీ, టిడిపి నేతలు డిమాండ్

రాజంపేట, నవంబర్26 ప్రభాతవార్త

ఎన్నికల సందర్భంగా రాజంపేటలో పుల్వాసం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లు రాయింపేట జిల్లా కేంద్రంలో చేస్తామని హామీ ఇచ్చారని నిలబెట్టుకోవాలని జిల్లా కేంద్ర జేఏసీనేతలు , టిడిపి నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సమావేశమై ఒక ప్రకటన విడుదల చేశారు. వైసీపీలో జిల్లా కేంద్ర రాకుండా నాటి పెద్దలు అడ్డుపడి రాయచోటిని చేశారని, ఇప్పుడు కొన్ని రాజకీయ శక్తులు మరల రంగ ప్రవేశం చేసి జిల్లా కేంద్రం కాకుండా అడ్డు తగిలారని పేర్కొన్నారు. కొమరపల్లి జిల్లా కేంద్రం ప్రకటన తర్వాత రాజంపేట అన్ని నియోజకవర్గాలకు సెంటర్ గా ఉంటుందని ఇకనైనా ప్రభుత్వం ఆలోచించి రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## ఆడపూరు గ్రామంలో రైతన్న మీకోసంలో సబ్ కలెక్టర్

రాజంపేట, నవంబర్26 ప్రభాతవార్త



మండలంలోని అడపూరు గ్రామంలో నిర్వహిస్తున్న 'రైతన్న మీకోసం' కార్యక్రమాన్ని రాజంపేట సబ్ కలెక్టర్ ఎస్. భావన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమం నిర్వహణ, రైతులకు అందిస్తున్న సేవల తీరును ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం అందిస్తున్న సహాయం గురించి వివరించారు. రైతులు సాగుచేస్తున్న పంటలు, ప్రభుత్వ మద్దతు ధరలు, మార్కెట్ అవకాశాలపై ప అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి మల్లికార్జున, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుబ్బయ్య, సచివాలయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ మృతి పార్టీకి తీరని లోటు.

చిట్వేలి, నవంబర్ 26, ప్రభాతవార్త:
మండల మాజీ ఎంపిపి, టిడిపి సీనియర్ నాయకులు కందుల గుండయ్య మరణం పార్టీకి తీరని లోటు అని రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ కేకే చౌదరి, రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ కస్తూరి విశ్వనాథ నాయుడు అన్నారు. బుధవారం గుండయ్య మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారు మాట్లాడుతూ పలుమార్లు కె కందుల వారి పల్లి గ్రామ సర్పంచ్ స్థాయి నుంచి రెండుసార్లు మండల ఎంపీపీగా ఎన్నికై వివాదరహితుడిగా రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ, పార్టీకి ఎనలేని సేవ చేశారన్నారు. ఆయన సేవలను గుర్తు చేసుకుని పార్టీ కీలక వ్యక్తిని కోల్పోయామన్నారు.కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలు రామాంజనేయులు నాయుడు, కాకర్ల నాగార్జున, అడ్వకేట్ బాలాజీ, అడ్వకేట్ రెడ్డయ్య స్థానిక కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వృక్షో రక్షతి రక్షితః

బద్వేలు అర్బన్, నవంబర్ 26, ప్రభాతవార్త

వృక్షాలను రక్షిస్తే అవి మనలను రక్షిస్తాయని అందరికీ తెలిసిందేనని వీరా రెడ్డి బిఎస్సి అగ్రికల్చర్ కళాశాల డీన్ ఎం. ఎల్.న్ రెడ్డి అన్నారు. బుధవారం బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపాలెం గ్రామంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరి తమ బాధ్యతగా తీసుకోవాలన్నారు.. భవిష్యత్ తరాల వారికి మనం ఇచ్చే నిజమైన సంపద ఆరోగ్యకరమైన జీవితమైన అన్నారు. ఇందుకోసం మొక్కలను తప్పనిసరిగా నాటాలి అన్నారు. మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణకు పాటుపడవచ్చు అన్నారు. విద్యార్థులు గ్రామంలోని సచివాలయం ప్రాంగణం, రోడ్డు పక్కన, దేవాలయం చుట్టూ వివిధ రకాల ఫల, నీడ మొక్కలను నాటారు. గ్రామ ప్రజలు కూడా ఇందులో చురుకుగా పాల్గొన్నారు. ప్రతీ ఒక్కరు కనీసం ఒక మొక్కనైనా నాటి వాటిని పరిరక్షించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పి వో ఎ.రమ్య, వాలంటీర్లు, గ్రామ సర్పంచ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వం విద్యావకాశాలు

బద్వేలు అర్బన్, నవంబర్ 26, ప్రభాతవార్త

భారత రాజ్యాంగం డాబిఆర్ అంబేద్కర్‌ని స్వరించికుంటూ అందరికీ సమానత్వం అందరికీ విద్య అవకాశాలు కల్పించి మహానుభావుడు ఈరోజు భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ ఎమ్మెల్యే సుధా పూలమాలవేసి ఘనంగా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు సుందర్ రాంరెడ్డిమరియు కేశవరెడ్డి రమణారెడ్డి మాధవరెడ్డి యద్దారెడ్డివెంకటేశ్వర్లు డాక్టర్ దాసరి శీను నారాయణ జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు కార్యకర్తనాయకులు పాల్గొనడం జరిగింది

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుక

పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త:

పట్టణంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ, పిసిసి సభ్యులు, పోరుమామిళ్ల మండల అధ్యక్షులు అన్వర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారతదేశానికి సొంతమని, ప్రపంచ దేశాలు అన్నింటిలో కెల్లా సమానత్వం, సౌభ్రాతృత్వం, దాదాపు 440 ఆర్టికల్స్, 12 షెడ్యూలు కలిగినటువంటి, అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగమని ఆయన కొనియాడారు. ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగ అంశాల్ని క్రోడీకరించి, ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించినటువంటి అంబేద్కర్ ని స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నివాళులర్పించి రాజ్యాంగ దినోత్సవ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు భాష, హైదర్ అలీ, సుబ్బరాయుడు, సలీం, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు అవగాహన సదస్సు

పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త:


స్థానిక వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో 7వ తరగతి నుండి 10 తరగతి వరకు చదువుతున్న 300 మంది బాలికలకు మదర్ థెరిసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎడ్యుకేషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్స్ చిత్తా ప్రజ్వాలా రెడ్డి, కశం లక్ష్మి హెల్త్ ఎడ్యుకేషనల్ అవగాహన సదస్సు ఏర్పాటుచేసి బాలికలకు ఉచితంగా మెంస్ట్రుపీడియా కామిక్స్ బుక్స్ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బాలికల నెలసరి అన్నది ఒక బాలిక నుండి యువతిగా మారే దశలో ఏర్పాటు శారీరకమైన మార్పులని వీటి గురించి ఎవరు భయపడాల్సిన పనిలేదని అయితే శారీరిక పరిశుభ్రత పాటిస్తూ పౌష్టికమైన ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పాండు రంగారెడ్డి, ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## మూతపడ్డ మున్సిపల్ పెట్రోలు బంక్

బద్వేలు , నవంబర్26, ప్రభాతవార్త :
పట్టణంలోని మైదుకూరు రోడ్డులో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోలు బంక్ అనివార్య కారణాల వలన మూత పడింది. నిర్వహణ బాధ్యతలు చేపట్టే అధికారికి, పెట్రోలు బంక్ లో పనిచేసే సిబ్బందికి మధ్య జరిగిన కొన్ని సమస్యల కారణంగా పెట్రోలు బంక్ మూత పడినట్లు సమాచారం. గత ఒకటిన్నర సంవత్సరాల క్రితం మున్సిపాలిటీ స్థలంలో హెచ్‌పీ గ్యాస్ యాజమాన్యం, మున్సిపాలిటీ అధికారులు సంయుక్తంగా పెట్రోలుబంక్ ఏర్పాటుచేసి వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్‌ను అందజేశారు. అయితే ఓ అధికారి ఈ మధ్యకాలంలో పెట్రోలు బంక్ బాధ్యతలు చేపట్టడంతో అక్కడ పనిచేసే సిబ్బందికి కొన్నిసమస్యలే ఇది మూతపడడానికి కారణమని తెలిసింది. ఈ విషయమై కమిషనర్ తగిన కారణాలు చెప్పలేకపోయారు. వాస్తవానికి సిబ్బందిపై అధికారులు అజమాయిషి చేయడమే కాకుండా పలు నిబందనలు పెట్టడంతో సిబ్బంది మూకుమ్మడిగా మానేశారు. దీంతో ఇక్కడికి వచ్చే వాహనదారులు వెనుతిరిగి వెళ్తున్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం

బద్వేలు అర్బన్ ,నవంబర్ 26, ప్రభాతవార్త
బద్వేల్ పురపాలక కార్యాలయం నందు మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువల గురించి తెలియజేశారు. మన దేశ రాజ్యాంగం ఇతర దేశాలకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్ లో మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



## టిడిపి కార్యాలయం ప్రారంభించిన చమర్తి

సిద్ధవటం నవంబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రమైన సిద్ధవటం, ఎగువపేట పోలీస్ లైన్ క్రాస్ వద్ద టిడిపి మండల నూతన పార్టీ కార్యాలయాన్ని టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు బుధవారం ప్రారంభించారు. పార్టీ వ్యవస్థాపకుడు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు సిద్ధవటం లో మండల టిడిపి కార్యాలయం ప్రారంభించామన్నారు. సిద్ధవటం ఒంటిమిట్ట అభివృద్ధి కొరకై ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అధినాయకత్వానికి తెలుపుతామని ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కారం చేస్తామన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

సిద్ధవటం నవంబర్ 26 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండలంలోని భాకరాపేట గ్రామ సమీపాన పోలీస్ పటాలయంలో బుధవారం కమాండెంట్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 26న భారత రాజ్యాంగం గురించి వివరించడం జరిగింది రాజ్యాంగం పట్ల వినయవిధేయత ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని ప్రతిజ్ఞ చేయించామన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రాజశేఖర్ బెటాలియన్ పోలీసులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

పులివెందుల నవంబర్ 26, ప్రభాత వార్త :
రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత ,రాజ్యాంగ స్ఫూర్తిని పెంపొందించుకోవాలి అని ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాసు లు అన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, పులివెందులలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్ వన్ అండ్ టూ మరియు జన విజ్ఞాన వేదిక, పులివెందుల వారి ఆధ్వర్యం లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్క ర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివా సుల మాట్లాడుతూ భారత రాజ్యాంగం స్వీకరించ దానికి గుర్తుగా ప్రతి సంవత్స రము నవంబర్ 26న మన దేశంలో ఖిసంవిధాన్ దివాస్ఖి ను జరుపుకుంటున్నామని భారత రాజ్యాంగం ఇంగ్లీష్,హిందీ భాషల్లో చేతి వ్రాతలతో రాశారు అని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక,అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలని ప్రభుత్వ ధ్యేయం

పీలేరు నవంబర్ 26 ప్రభాతవార్త:

రైతన్న మీకోసం కార్యక్రమంతో రైతులని ఆదుకోవడమే కూటమి పార్టీ ప్రధాన లక్ష్యమని, పీలేరు ఏఎంసీ చైర్మన్ పురం రామమూర్తి, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి తెలిపారు. బుధవారం "రైతన్న మీకోసం" అనే కార్యక్రమం బోదుమల్లు వారి పల్లి పంచాయతీ లబ్ధిదారులు,రైతులతో పీలేరు రైతు మార్కెట్ యార్డ్ చైర్మన్ పురము రామ్మూర్తి, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కలప రవి ఏఎంసి డైరెక్టర్ లు గోళ్ళ కిషోర్ నాయుడు, రహంతుల్లా మరియు సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ లు భాగంగా ప్రజల పక్షపాతి అయిన ఈ ప్రభుత్వం ప్రజల కోసం నిరంతరం కృషి చేసి ప్రభుత్వమని రైతులకు వివరించడం జరిగింది.

## పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

వేంపల్లె :నవంబర్ 26:(ప్రభాత వార్త)

సిసి రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని పంచాయతీ రాజ్ డీఇ సుధాకర్ రెడ్డి సంబంధిత కాంట్రాక్టర్ కి ఆదేశించారు. బుధవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జడ్పీ నిధుల కింద రూ. 10 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. రోడ్డు వ్యవస్థ అధ్వానంగా తయారై ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, సిసి రోడ్డు నిర్మాణం పూర్తైతే ఆ ఇబ్బందులు తొలగిపోతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యతకు పునాది భారత రాజ్యాంగం

వేంపల్లె :నవంబర్ 26:(ప్రభాత వార్త)

దేశ ఐక్యతకు పునాది భారత రాజ్యాంగం అని వేముల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దక్షిణామూర్తి అన్నారు. బుధవారంవేముల ప్రభుత్వజూనియర్ కళా శాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనుభవిస్తూ సమాజంలో ఆ ఆలోచనలు కలిగేలా మార్గ దర్శకులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మస్తానయ్య సుబ్బారాయుడు,బాలయ్య, భాస్కర, జగన్, కిరణ్మ యి, సతీకుమార్ రెడ్డి, పుల్లయ్య, భోదనేతారా సిబ్బంది, నాగమ్మ,స్వర్ణ,చిన్ని, విజయ్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధి నిర్ధారణ కార్యక్రమంపై క్షేత్రస్థాయి పరిశీలన

కలికిరి, నవంబరు 26, ప్రభాతవార్త:
మండలంలోని మేడికుర్తి ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారిణి కావ్యగంధ పర్యవేక్షణలో ఈనెల 17వ తేదీ నుంచి గ్రామాల్లో జరుగుతున్న కుష్టువ్యాధి నిర్ధారణ కార్యక్రమాన్ని బుధవారం అన్నమయ్య జిల్లా పారా మెడికల్ అధికారి రవికుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మేడికుర్తి ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధి నిర్ధారణ సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి కుష్టువ్యాధి నిర్ధారణ కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలన్నారు. కుష్టువ్యాధి ప్రాథమిక దశలో గుర్తించడం వల్ల అంగవైకల్యం రాకుండా నివారించవచ్చన్నారు. బహుళ ఔషధ చికిత్స ద్వారా పూర్తిగా నయం అవుతుందన్నారు. కావునా ప్రతి ఒక్కరూ వ్యాధి నిర్ధారణ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమం జరుగు విధానం గురించి వైద్యాధికారులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.కావ్య గంధ, డా.లక్ష్మీ ప్రసన్న, పర్యవేక్షణాధికారి సుధాకర్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## కస్తూరిబాను పరిశీలించిన డిడిఓ

దువ్వూరు, నవంబర్ 26: ప్రభాతవార్త:
స్థానిక పుల్లారెడ్డిపేటలోని కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని డివిజనల్ డెవల ప్మెంట్ ఆఫీసర్ నూర్జహాన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె హాస్టల్, వంటగది, తరగతి గదులను పరి శీలించి విద్యార్థినిలకు పలు సూచనలు చేశారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామ న్నారు. భారత రాజ్యాంగం ఆవశ్యకతను బాలికలకు వివరించారు. ఈ విషయంపై వ్యాస, వక్తృత్వ పోటీలను నిర్వహించి బహుమతులను అం దజేశారు. భారత రాజ్యాంగం సామాజిక ఆర్థిక రాజకీయ ఆలోచన భావ ప్రకటనకు స్వేచ్ఛను ఇచ్చిం దన్నారు. ఆత్మ గౌరవాన్ని జాతీయ ఐక్యతను సమగ్రతను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి హరికృష్ణ, కార్యదర్శులు వెం కటేశ్వర్లు, పద్మావతి, మల్లేశ్వరిలు పాల్గొన్నారు.



# నిజాయితీ గల నాయకుడు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 26 ప్రభాత వార్త :


ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి నిజాయితీ గల నాయకుడని రాష్ట్రంలోనే సీనియర్ ఎమ్మెల్యే అని తన తండ్రి తోపాటు అసెంబ్లీలో పనిచేసిన అపార అనుభవం కలిగిన గొప్ప నాయకుడని టిడిపి జిల్లా అధ్యక్షులు పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి కొనియాడారు. బుధవారం స్థానిక టీటీడీ కళ్యాణమండలంలో ప్రొద్దుటూరు పట్టణ టిడిపి కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు. రాష్ట్రం కోసం అహర్నిశలు చంద్రబాబు కష్టపడుతున్నాడని పెట్టుబడుల కోసం కృషి చేస్తున్నారని ఆయన వివరించారు. రాష్ట్రానికి ఫ్యాక్టరీలు కావాలని ఎవరైనా కోరుకుంటారని కానీ ఆ ఫ్యాక్టరీలు సొంతం కావాలని కోరుకోవడం ఏందని ప్రశ్నించారు. చంద్రబాబుని మరో 10 నుంచి 15 సంవత్సరాలు సీఎం గా రాష్ట్ర ప్రజలు చేయాలని తద్వారా రాష్ట్రం అప్పుల నుంచి బయటికి వచ్చి అభివృద్ధి దిశ గా వెళ్తుందని జోస్యం చెప్పారు. చల్లా రాజగోపాల్ యాదవ్ అధ్యక్షులు ఉపాధ్యక్షుడు ఖలీల్ అలాగే ఆర్యవైశ్యులు ఒక పదవి ఇవ్వాలని రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వి స్ ముక్తియార్ చెప్పారు. 2029 టిడిపి అధికారం కోసం పాటుపడాలని కోరారు. ముఖ్యమంత్రి దృష్టితో ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి కార్యక్రమలు చేస్తున్నారన్నారు.ప్రాంతాల అవసరాల మేరకు చంద్ర బాబు పని చేస్తున్నారన్నారు.రాష్ట్రాన్ని సమతుల్యంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. వివిధ రకాల పదవులు వచ్చిన వారందరూ కష్టపడి పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు . ఎలక్షన్స్ వచ్చిన తెలుగుదేశం గెలుపు కోసం అందరూ కష్టపడి పనిచేసి పార్టీ అధికారం రావడానికి కృషి చేయాలన్నారు.

## సేవా దృక్పథం అలవరుచుకోవాలి

పెండ్లిమర్రి, నవంబరు 26, ప్రభాతవార్త:


పెండ్లిమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ ప్రోగ్రాం లో భాగంగా బుధవారం యోగివేమన యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి సేవా దృక్పథాన్ని ఎలా అలవరుచుకోవాలో తెలిపారు. నో ప్లాస్టిక్ లో భాగంగా చెత్త ఏరివేతను చేపట్టారు. రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుతూ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ రాజ్యాంగాన్ని నిర్మించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిన నేపథ్యాన్ని విద్యార్థులకు సవివరంగా ప్రిన్సిపల్ ఇందిరా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజగోపాల్ అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. పిల్లలకు మంచి భోజనం, టీ స్నాక్స్ ఏర్పాటు చేశారు.

## లింగ వివక్షతపై ర్యాలీ..

పెండ్లిమర్రి, నవంబరు 26, ప్రభాతవార్త:


గ్రామంలో బుధవారం లింగవివక్షతకు వ్యతిరేకంగా మండల సమాఖ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెండ్లిమర్రి మండల సమాఖ్య లీడర్లు ఈసీ సభ్యులు, వీఓఏలు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మండల సమాఖ్య సభ్యులు, సిబ్బంది, ప్రజలు జెండర్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అంతకు ముందు పెండ్లిమర్రి ఎస్సై మోహన్‌కుమార్ గౌడ్ మండల సమాఖ్య కార్యనిర్వహణ సమావేశానికి హాజరై సైబర్ నేరాలు చేసే వారి బారిన పడకుండా స్వయం సహాయక సభ్యులు జాగ్రత్తగా ఉండాలని ఫోన్ ద్వారా ఎవరికీ కూడా ఓటీపీ చెప్పకుండా ఉండాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం బాల స్వామి, లీగల్ కంప్లైన్స్ కోఆర్డినేటర్ గంగరాజు, మండల సమాఖ్య అధ్యక్షురాలు స్వర్ణలత, కోశాధికారి లక్ష్మి కేశవ, సీసీలు లక్ష్మీదేవి, గంగిరెడ్డి, గోపాలు, నాగభూషణం, రామ నాగయ్య, అకౌంటెంట్ తులసి, వీఓఏలు, స్వయం సహాయక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## దేశ ప్రజల గుండెచప్పుడు భారత రాజ్యాంగం

పీలేరు నవంబర్ 26 ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని అందుకు ప్రతి ఒక్క భారతీయుడు కృషి చేయాలని మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్,భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు పేర్కొన్నారు .వీరు నేడు పీలేరు పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత "డాక్టర్" బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ..అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పాలకుంట శ్రీనివాసులు, తుమ్మల ధరణి కుమార్ మాట్లాడుతూ.. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం అన్ని వర్గాల సంక్షేమ,అభ్యున్నతి, అభివృద్ధిని కాంక్షించి రాజ్యాంగ గ్రంధాన్ని రచించి భారత జాతికి అంకితం చేసి భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కే. గట్టప్ప, జెట్టి మల్లికార్జున, గుండ్లూరు రవీంద్ర, కే .రాజమ్మ, ముల్లంగి గురవయ్య, పల్లెపోగు హరినాథ, సువర్ణ మల్లయ్య, రామ్మూర్తి, ఉప్పలపాటి గోవర్ధన్ రాజు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను సమానంగా గౌరవించాలి

కురబలకోట, నవంబర్ 26 ప్రభాతవార్త :

సమాజంలో మహిళలను సమగౌరవం కల్పించాలని ఎంపిపి భూదేవి అన్నారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో మండల మహిళాసమాఖ్య ఆధ్వర్యంలో జాతీయ ప్రచారం జండర్ సమానత్వం కోసం మహిళలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల పట్ల వివక్షత చూపరాదన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను వారు అనుభవించేలా ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలన్నారు. ఎంపిడిఓ గంగయ్య మాట్లాడుతూ సమాజంలో మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలను అమలుచేసి ప్రోత్సహిస్తొందన్నారు.

## సమానత్వం, స్వేచ్ఛను నిలిపేది రాజ్యాంగమే

జమ్మలమడుగు, నవంబరు 26, ప్రభాతవార్త:

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బుధవారం టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బిర్రు గురప్ప అలియాస్ సంతోష్ పూలదండ వేసి ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది భారత రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించిన రోజు. డా.బీఆర్ అంబేద్కర్ వంటి రాజ్యాంగ నిర్మాతల సేవలను స్మరించుకునే పవిత్ర సందర్భం అన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం, స్వేచ్ఛను నిలిపేది రాజ్యాంగమే. రాజ్యాంగ దినోత్సవం మనకు మన హక్కులతో పాటు కర్తవ్యాలను కూడా గుర్తు చేసే జాతీయ చైతన్య దినమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు మద్దిలేటి, పిలిప్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్ డ్యాములు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి



బద్వేలుఅర్బన్ ,నవంబర్ 26, ప్రభాతవార్త
బద్వేల్ మండలంలోని సి. కొత్తపల్లి మరియు వనంపుల గ్రామపంచాయతీలో చెక్ డాములు పగలగొట్టి భూఆక్రమణ చేసిన కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు పెద్దల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలోఆయన మాట్లాడుతూ. మండలంలోని సి. కొత్తపల్లి రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 52 అదేవిధంగా వనంపుల గ్రామపంచాయతీ సర్వేనెంబర్ 4 నందు గల చెక్ డ్యామ్ లను కబ్జా చేసిన భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సి కొత్తపల్లె రెవెన్యూ పొలంలో కొండ వాగు నుంచి వచ్చే నీటిని నిల్వ ఉంచి క్రింది పొలాలకు నీరు ఇవ్వడానికి ప్రభుత్వం వారు సర్వేనెంబర్ 52 లో చెక్ డ్యామ్ నిర్మించినారని, ఆ చెక్ డాం నుండి నీరు క్రింద పొలాలకు వచ్చి అటు వంకలో కలవాలి. అయితే చెక్ డాం కు పై నుండి నీరు వచ్చే కాలువ క్రింది కాలువ రెండు కూడా భూకబ్జాదారులు ఆక్రమించి ఆ వంకలను పూడ్చి చదును చేసి జామాయిల్ చెట్లు వేశారని, చెక్ డాం క్రింది భాగాన ఇక్కడ మొత్తం చదువు చేసి కంచే ఏర్పాటు చేసుకున్నారని, అదేవిధంగా వనంపుల రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 4 జాతీయ రహదారి పక్కన ఉండటంతో కోట్ల విలువ చేసే భూమి కనుక అందులో వంకపొరంబోకు లో చెక్ డ్యామ్ నిర్మించడం జరిగింది. అయితే ఈ చెక్ డాం ఏకంగా మాయం చేసి ప్లాట్లు వేసుకుని కబ్జాదారులు అమ్ముకుంటున్నారు. దీనిపైన ఎటువంటి చర్యలు లేవన్నారు .జల వనరుల శాఖ అధికారులకు రెండు, మూడు దఫాలుగా చెక్ డాం పగలగొట్టారు ఆ చెక్ డాం పగలగొట్టిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చెప్పిన కూడా అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోలేదు. తక్షణమే ఈ రెండు చెక్ డ్యాములను బద్వేలు ఆర్డీవో పరిశీలించి కబ్జాదారులపై చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అదేవిధంగా చెక్ డాములు మాయం చేస్తున్న పట్టించుకోని ఇరిగేషన్ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ బద్వేల్ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శంకర్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మునిరత్నం, భరత్ నాయకులు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి హక్కులు


దువ్వూరు, నవంబర్ 26, ప్రభాతవార్త:
భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి హక్కులు, బాధ్యతలు కల్పించిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని వక్తలు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తెలుగుగంగా బంగ్లాలో అంబేద్కర్ విగ్రహం వద్ద ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, జనవిజ్ఞాన వేదిక మరియు ఇతర సంఘాలను కలుపుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పార్లమెంట్ కు నవంబర్ 26వ తేదీన సమర్పించిన రోజును పురస్కరించుకొని సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వక్తలు అజయ్ బాబు, ఏవి రమణయ్య, లెక్చరర్ దుర్గన్న మాట్లాడుతూ రాజ్యాంగం గురించి సమానత్వం, స్వేచ్ఛ, సౌభాగ్యవతము, సామాజిక రాజకీయ న్యాయం వాటిని గురించి వివరించారు. కాబట్టి మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాల్సిన బాధ్యత భారతదేశ ఓటర్లదే అన్నారు. ఈ కార్యక్రమంలో హరే రామ్, విద్యాసాగర్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో రన్నర్స్‌గా విద్యార్థినులు.



కలసపాడు, నవంబర్ 26 ప్రభాతవార్త :
ఇటీవల జాతీయ స్థాయి కబడ్డీలో పాల్గొన్న కడప జిల్లాలోని బద్వేలు నియో జకవర్గంలోని కలసపాడు పెండ్లిమర్రి, కస్తూ రిబా గాంధీ విద్యార్థినిలు,రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో రన్నర్స్ గా నిలిచారని కస్తూర్బా గాంధీ విద్యాలయ ప్రిన్సిపాల్ కె. రెడ్డి జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎస్.వాణి,లు కస్తూర్బా గాంధీ విద్యార్థిను లు, కల్యాణి, షఫియా, మంజుల, శృతి, మహేశ్వరి,సుమాంజలి,నిహారిక (అములు), కీర్తి, శిరీష, అమరావతి, కీర్తన,లను అభినందించారు. కస్తూరిబా గాంధీ విద్యాలయ ప్రిన్సిపాల్ కే.రెడ్డి జ్యోతి మాట్లాడుతూ అన్ని రంగాలలో బాలులతోపాటు బాలికలు కూడా క్రీడలలో చదువులో సంస్కారంలో ప్రతి విద్యార్థిని ఉండాలని పాఠశాలలో ఉపాధ్యాయులను, పెద్దలను తల్లి దండ్రులను గౌరవించడం నేర్చుకోవాలని కస్తూరి బా గాంధీ విద్యాలయ ప్రతిభను రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చిన క్రీడాకారులను అభినందించారు. ఇలాంటి శ్రద్ధాశక్తులను అంది పుచ్చుకొని నేటి సమాజంలో మన జిల్లా, రాష్ట్ర,స్థాయి లో రాణించాలని ప్రిన్సిపాల్ రెడ్డి జ్యోతి ఆశా భావం వ్యక్తం చేశారు.

## దేశం అభివృద్ధిలో ఉండాలంటే రాజ్యాంగమే రాజమర్గం

**సుండుపల్లె, నవంబర్ 26,ప్రభాతవార్త :**



రాజ్యాంగ డినోత్సవ సందర్భంగా బుధవారం యర్రమనేనిపాలెం గ్రామం పాలెం హరిజనవాడ (భయనేని హరిజనవాడ) అంగన్వాడీ కేంద్రం నందు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరిపామని సూపెర్‌వైజర్ విజయలక్ష్మి తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం అభివృద్ధి పథంలో నడవాలంటే రాజ్యాంగమే రాజమార్గం అని కొనియాడారు. దేశాన్ని కాపాడేది సైన్యం అయితే ప్రజాస్వామ్యాన్ని కాపాడేది రాజ్యాంగం అని చెప్పారు. పిల్లలు చదువుతోపాటు రాజ్యాంగాన్ని గురించి తెలుసుకోవడం ప్రజాస్వామ్యానికి బలం అని తెలియజేసారు. ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించడం నేర్చుకోవాలని దానితోనే దేశ నిర్మాణం విద్యాభివృద్ధి సాధ్యమని చెప్పారు. రాజ్యాంగాన్ని గౌరవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని చెప్పారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ వర్కర్స్ పద్మావతి, గీత, విశ్రాంత ఉపాధ్యాయుడు కె. వెంకటరమణ (దుర్యోధనుడు) గ్రామప్రజలు పాల్గొన్నారు.

## జోరుగా రైతన్నకు మీకోసం

**తంబళ్లపల్లె నవంబర్ 26 ప్రభాతవార్త ః**



రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన రైతన్నకు మీకోసం కార్యక్రమం మండలంలో జోరుగా నిర్వహిస్తున్నారు. బుధవారం మండలంలోని కన్నెమడుగు గ్రామంలో జరిగిన రైతన్నకు మీకోసం కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ఏడి డాక్టర్ సుమిత్ర, మండల పశు వైద్యాధికారి విక్రమ్ రెడ్డి, వ్యవసాయ సహాయకులు నవ్యలు రైతన్నకు వ్యవసాయంలో ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు, వ్యవసాయం, పాడి పరిశ్రమ,అనుబంధ రంగాలలో ప్రకృతి వ్యవసాయం, పశుగ్రాస పెంపకంపై నూతన సాంకేతిక పద్ధతులతో పాటు వ్యవసాయ సంబంధిత సమస్యలను అధికారులు అవగాహన కల్పించారు. అదేవిధంగా తంబళ్లపల్లె దళితవాడలో ఎంపీడీవో పట్నాయక్, గ్రామ వ్యవసాయ అధికారులు సురేష్, రెడ్డి శేఖర్లు ప్రకృతి వ్యవసాయం, పంట మార్పిడి, పాటు పాడిపరిశ్రమపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పురుషోత్తం, నరసింహులు, మాజీ బిజెపి మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్కు ఘన నివాళి

**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 26 ప్రభాత వార్త**



మాల మహానాడు జి చెన్నయ్య వర్గం, జాతీయ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ మంచా నాగమల్లేశ్వరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మతోటి పౌలు, కడప జిల్లా అధ్యక్షులు జేష్టది భాస్కర్ ఆధ్వర్యంలో, నవభారత నిర్మాత భారతదేశం యావత్తు గర్వించదగ్గ ఏకైక నాయకుడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, 1949, నవంబర్ 26వ తేదీన, రాజ్యాంగం ఆమోదించబడిన దినముగా, నేటికీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని, నేటికీ 76వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న దినోత్సవ సందర్భంగా పాత బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి బుధవారం పాలాభిషేకం చేస్తూ పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగము, ఈ దేశంలో, అమలు అవుతుందా అంటే, కాదని చెప్పాలి, ఎందుకంటే రాజకీయ నాయకులు, రాజ్యాంగం మీద ప్రమాణం చేయుట వరకే, పరిమితమయ్యారు, తప్ప, కేంద్రం లో గాని రాష్ట్రంలో గాని, రాజ్యాంగం అమలు కావడం లేదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగ కడప జిల్లా ఉపాధ్యక్షులు బేరీ అహరోన్, ప్రొద్దుటూరు తాలూకా, అధ్యక్షులు తిట్ల రాజా, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు జేష్టది మధు, బాబు జమ్మలమడుగు అధ్యక్షులు, రాజశేఖర్, ఖాజీపేట అధ్యక్షుడు, ముత్యాల బాబి, పొద్దుటూరు పట్టణ ఉపాధ్యక్షుడు, జే,పవన్ కుమార్, దానియేలు, చిన్ను ధనుష్ పాల్గొన్నారు.

## చలికాలం... జర భద్రం

**తొండూరు నవంబర్ 26 ప్రభాతవార్త:**

దేశంలో రోజురోజుకూ చలితీవ్రత పెరుగుతోందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అరిఫుల్లా అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా పగటి పూట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఉదయం 8 గంటల వరకు పొగమంచు ఉంటుంది. చలికాలంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న వ్యాధులు బారిన పడతారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు చలికాలంలో అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది. కాబట్టి వీలైనంత వరకు వీరు బయట తిరగకపోవడం మంచిది. మీకు ఏ చిన్న ఇబ్బంది ఉన్నా వెంటనే వైద్యుడిని సంప్రదించండి. నిర్లక్ష్యం చేస్తే మీ ప్రాణాలకే ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడుతుంది. ఎక్కువగా టైఫాయిడ్,డెంగీ,చికెన్‌గున్యా,మలేరియా తదితర వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## డా.బీఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళులు..

**కడప కార్పొరేషన్, నవంబర్ 26 ప్రభాతవార్త:**



రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బేడా బుడగ జంగంహక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పస్తం అంజి ఆధ్వర్యంలో బుధవారం కడప కలెక్టర్ ఆవరణలో డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనని వాళులు అరిపించారు. ఈ సందర్భంగా పస్తం అంజి మాట్లాడుతూ రాజ్యాంగం అమలు చేసి 76 సంవత్సరాలు పూర్తయిందన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపొందిన రాజ్యాంగం బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని కులాలకు మేలు జరుగుతుందన్నారు. విద్య వైద్యం రాజకీయ రంగంలో రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమములో మనవా హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు రిపబ్లికాన్ పార్టీ లీగల్ చెర్మెన్ అడ్వొకెట్ వై.రమేష్ బాబు, వర ప్రసాద్, రవి కుమార్, ప్రదీప్ వెంకటేష్ పాల్గొన్నారు.

## అందరికి గృహ నిర్మాణం కార్యక్రమం

**చిన్నమండెం నవంబర్ 26 ప్రభాతవార్త:**



ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఎన్టీఆర్ పథకం క్రింద అందరికీ గృహనిర్మాణ కార్యక్రమం బుధవారం మండల కేంద్రం లో పెద్దయెత్తున నిర్వహించారు. ఈ పథకం దరఖాస్తు గడువు ఈ నెల 30 వరకు వుండంతో స్థానిక టీడీపీ నాయకులు అక్రం కార్యకర్తలతో కలసి చిన్నమండెంలో ఏఈ మహేంద్ర ఇంజనీయర్ అసిస్టెంట్ ఇంటి ఇంటికి తిరిగి జియో టాగింగ్ మరియు ఇండ్లు స్థలం దరఖాస్తు స్వీకరించడం జరిగింది. అలాగే కూటమి ప్రభుత్వం యొక్క పథకాలను ప్రజలకు వివరించారు.

## ఈనెల 28న సర్వసభ్య సమావేశం

**ఒంటిమిట్ట నవంబరు.26(ప్రభాత వార్త)**

28వ తేదీన మండల స్థాయి అధికార సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఒంటిమిట్ట ఎంపీడీవో సుజాత బుధవారం ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె ప్రకటనలో తెలియజేస్తూ మండల సమస్యలపై ఈనెల 28వ తేదీ శుక్రవారం ఉదయం 10:30 గంటలకు మండల స్థాయి అధికార సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు కనుక ప్రభుత్వాధికారులు, రాజకీయ నాయకులు , గ్రామస్తులు మండల సమస్యలపై చర్చించేందుకు తప్పకుండా హాజరుకావాలన్నారు.

## లేబర్ కోడు రద్దుకు నిరసనగా కార్మికుల ఆందోళన

**రాజంపేట, నవంబర్26 ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం అమలులో ఉన్న 29 చట్టాలలో నాలుగు మినహాయించి మిగతావి పార్లమెంటు రద్దు చేయడం అమానుషమని కార్మిక వర్గాలు మండిపడ్డాయి. దేశ వ్యాప్త నిరసనలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో రాజంపేటలో కార్మికులు నిరసన ప్రదర్శన చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేలి రవికుమార్,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పివి రమణ, అంగన్వాడి జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వరమ్మ ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ లక్ష్మీదేవి, ప్రసాదు, ఎంవి రమణ ,రెడ్డయ్య ,రమేషు, అంగన్వాడి నాయకురాలు అమరావతి, శివ రంజని, మాధవి పాల్గొన్నారు.

## ఉద్యాన కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం

**రైల్వేకోడూరు నవంబర్ 26 ప్రభాతవార్త**



మండలంలోని అనంత రాజుపేట పంచాయితీ డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం నందు బుధవారం 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డాక్టర్ పి టి శ్రీనివాస్ రాజ్యాంగ దినోత్సవం, రాజ్యాంగ రచన ఆమోదం ప్రవేశికలోని అంశాలను ఆయన ప్రసంగంలో వివరించారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశికను అందరిచే చదివించి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ ఏ డాక్టర్ ఎల్ ముకుంద లక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి హరి, మల్లికార్జున రెడ్డి, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యదర్శిగా రవీంద్ర వర్మకు పదోన్నతి

**రైల్వేకోడూరు నవంబర్ 26 ప్రభాతవార్త**



మండలంలోని ఏపీ ఎన్జీవో కార్యాలయము నందు తాలూకా అధ్యక్షులు పోలిచర్ల ఓబులేసు అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాసులు మరియు అన్నమయ్య జిల్లా అడహా కమిటీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఏపిఎన్‌జిజిఓ అసోసియేషన్ కార్యదర్శిగా పనిచేస్తున్న అతను పదోన్నతపై కడపకు వెళ్ళనున్న రవీంద్ర వర్మను ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యదర్శిగా రవీంద్ర వర్మ పదోన్నతిపై కడపకు వెళ్లి నందువలన ఆస్థానంలో జయసూర్యను సంయుక్త కార్యదర్శిగా నియమించడం జరిగిందని ఇందుకు జిల్లా అడహ కమిటీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు జే.శ్రీనివాసన్ ఎన్నికల అధికారిగా నియమించి ఆయన ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు తాలూకా అసోసియేషన్ సభ్యులు రవిశంకర్,వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్,ప్రముఖ వైద్యులు దేవేందర్ రెడ్డి,యశోద,సంయుక్త కార్యదర్శులు సురేష్,కలూద, మొదలగువారు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## కోడూరులో ట్రాఫిక్‌పై దృష్టి పెట్టండి.

**రైల్వేకోడూరు నవంబర్ 26 ప్రభాతవార్త**



పట్టణంలో ఆర్ఎస్ రోడ్డు ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్యలో ఎదురవుతున్నాయని నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ దీనిపై దృష్టి పెట్టాలని కోడూరు పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. పాఠశాలలకు కళాశాలలో కు వెళ్లేటప్పుడు ట్రాఫిక్ తో పలు సమస్యలు ఎదురవుతున్నాయని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. కేవలం బస్టాండ్ సర్కిల్లోనూ టోల్గేట్ సర్కిల్లోనూ సంబంధిత ట్రాఫిక్ కానిస్టేబుల్ నియమించితే కొంతవరకు సమస్యను అధికమించవచ్చని పట్టణవాసులు కోరుకుంటున్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**ప్రొద్దుటూరు అర్బన్, నవంబరు 26 ప్రభావతవార్త**



ప్రొద్దుటూరులో మూవ్‌మెంట్ ఫర్ పీస్, జస్టిస్ ఆధ్వర్యంలో నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కొర్రపాడు రోడ్డులోని ఎస్కేఎస్సి డిగ్రీ కాలేజీలో బుధవారం భారత రాజ్యాంగ పరిరక్షణ మన బాధ్యత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, రాయలసీమ ఇన్చార్జి అయూబ్ ఖాన్, సీనియర్ న్యాయవాది దాదా హయాత్, విరసం మహిళ నాయకురాలు వరలక్ష్మి, పాల్గొన్నారు. సభ రాజ్యాంగ పీఠిక పంనతో పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ భాష ప్రారంభించారు. అనంతరం ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ఎంపీజేను పరిచయం చేస్తూ రాజ్యాంగం యొక్క ముఖ్య ఉద్దేశాలను విద్యార్థులకు వివరించారు. జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి, మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర వహించినటువంటి మేధావుల పేర్లతో సహా రాజ్యాంగ నిర్మాణానికి పట్టిన కాలం రాజ్యాంగానికి రచించడానికి ఎన్ని దేశాలకు వెళ్ళవలసి వచ్చింది అనే అంశాలను క్లుప్తంగా వివరించారు. కాలేజ్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పాఠ్యపుస్తకంలో చేర్పిస్తే విద్యార్థి దశ నుంచే రాజ్యాంగం పై అవగాహన పెంచుకొనేందుకు విద్యార్థులకు దోహత పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్, కోశాధికారి ఇస్మాయిల్, ముక్తార్, ఫర్హాన్ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాల్సిందే

### వ్యవసాయ సంఘాలు నిరసన

**మదనపల్లె, నవంబర్ 26 ప్రభాతవార్త :**

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ అమలకు ఇచ్చిన నోట్‌ఫైల్స్‌ను తక్షణమే రద్దు చేయాలని కార్మిక,రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికసంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ బ్రిటీష్‌కాలంనాడే కార్మిక వర్గం పోరాడి సాధించుకొన్న 44చట్టాల్లో 29చట్టాలను, నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్పు చేసి బిజెపి ప్రభుత్వం అమలకు నోటిపై చేసిందన్నారు. ఈ కోడ్స్‌తో కార్మికులకు లాభంకంటే నష్టమే ఎక్కువగా ఉందన్నారు. గతంలో వీటి రద్దుకు ఉద్యమాలు చేస్తే బీహార్ ఎన్నికల తరువాత వీటి అమలకు ఆదేశాలిచ్చిందన్నారు. కార్మిక వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం భావ్యంగా లేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, వైసిపి కూడా లేబర్ కోడ్స్‌ను బలపరుస్తున్నాయన్నారు. కార్మికులకు అన్యాయం జరిగే లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు రామక్రిష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజు, మున్సిపల్ యూనియన్ నాయకులు రాజు, గోపాలక్రిష్ణమ్మ, వెంకటమ్మ, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.




## ఎన్ఎస్ఎస్ విద్యార్థుల్లో సామాజిక సేవ ముఖ్యం

**తంబళ్లపల్లె నవంబర్ 26 ప్రభాతవార్త ః**




తంబళ్లపల్లె జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల్లో సామాజిక సేవాభావం పెంపొందించుకోవాలని ఎంఈఓ త్యాగరాజు సూచించారు. బుధవారం కాలేజీ ప్రిన్సిపాల్ సుధాకర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ల ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి డిసెంబర్ 2వ తేదీ వరకు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో గ్రామాలలో పారిశుద్ధ్యపు పనులు చేపట్టడం, మొక్కలు నాటి సంరక్షణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి పేరుతో భూకబ్జాలకు పాల్పడితే సహించం

### రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ఎ.మస్తాన్

**మదనపల్లె, నవంబర్ 26 ప్రభాతవార్త :**




తెలుగుదేశం పార్టీ పేరు చెప్పి భూకబ్జాలకు పాల్పడితే సహించేదిలేదంటూ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ఎ.మస్తాన్ తెలిపారు. బుధవారం బెంగుళూరు రోడ్డులోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన బాధితులతో కలసి మాట్లాడుతూ రూరల్ మండలం కొత్తపల్లె గ్రామ పంచాయితీ సర్వేనెంబర్ 307లో 2011వ సంవత్సరం సయ్యద్ అబీబ్‌హుస్సేన్ నుండి కొనుగోలు చేసిన స్థలంలో ఏ మాత్రం సంబందం లేని పేక్ డాక్యుమెంట్లతో దౌర్జన్యం చేసి రూ.5లక్షల విలువ చేసే కాంపౌండ్ వాల్, సిసి కెమరాలు విలువైన వస్తువులు ధ్వంసం చేశారని బాధితులు పిఎ.సికిందర్ డిఎస్పి మహేంద్రకు విన్నవించారన్నారు. భూ బాదితులు రియాజ్‌అహ్మద్, సయ్యద్‌బాషా, ఎస్ఎ.షఫివుల్లా, జోహార్‌బాషా, సాధిక్‌బాషా, జయచంద్ర తదితరులు డిఎస్పికి దౌర్జన్యం చేసిన వారిపై విన్నవించడం జరిగిందన్నారు. వారివద్ద ఎలాంటి డాక్యుమెంట్లు లేవని ఉన్నవి కూడా పేక్ డ్యాకుమెంటు, పేక్ రిజిస్ట్రేషన్‌వి ఉన్నాయని తెలిపారు. కోర్టులో కూడా కేసు వేసినట్లు తెలిపారు. ఈ విషయంపై రూరల్ పోలీసులకు విన్నవిస్తే స్పందించలేదన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షిస్తే, రాజ్యాంగం మనల్ని రక్షిస్తుంది

### రాజ్యాంగ దినోత్సంలో బాస్‌నేత శివప్రసాద్

**మదనపల్లె, నవంబర్ 26 ప్రభాతవార్త :**


రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మనం భారత రాజ్యాంగాన్ని రక్షించుకుంటే, రాజ్యాంగం మనల్ని రక్షిస్తుందని, రాజ్యాంగ దినోత్సవంతో భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకుడు పిటిఎం శివప్రసాద్ స్పష్టం చేశారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురష్కరించుకొని బుధవారం స్థానిక బెంగుళూరు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద, బాస్, వీసీకే సంయుక్తంగా వేడుకలు నిర్వహించాయి. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. శివప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత రాజ్యాంగం ప్రజందరికి మానవహక్కులను ఓటుహక్కును కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాస్ అధికార ప్రతినిది ముత్యాలమోహన్, కోశాదికారి నీరుగట్టురమణ, బాస్ వీసికే నాయకులు మంచూరి మారెప్ప, జి.గుంగులప్ప, గంగాధర్, బండికోట రవి, రెడ్డిప్రసాద్ తదితరులు తెలిపారు.

## నేడు భారత రాజ్యాంగ దినోత్సవం

**గోపవరం. నవంబర్. 26 ప్రభాతవార్త.**



దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న భారత్ రత్న డా బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన జాతికి అందించి ఆమోదించబడిన వేళ మండల ప్రజా పరిషత్ భవనం, గోపవరం మండలం నందు భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగినది. భారత రాజ్యాంగ నిర్మాత శ్రీ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలవేసి నివాళులర్పించారు.

## హిందూ సమ్మేళన సభను జయప్రదం చేయండి..

**బ్రహ్మంగారి మఠం నవంబర్ 26, ప్రభాతవార్త**

బ్రహ్మంగారి మఠం కేంద్రం లోని 30 వ తేదీ ఆదివారం పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్న ప్రాంగణంలో జరిగే హిందూ సమ్మేళన సభలో హిందూ బంధువులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ హిందువులను ఏకతాటిపై నడుపుతూ రాష్ట్రంలో హిందువులకు జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు తెలియచేయాలని, అలాగే హిందువులందరూ ఐకమత్యంగా ఉండాలని హిందూ సమ్మేళన సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 30 వ తేదీ ఆదివారం జరిగే ఈ మహా సభ ఆ రోజు సాయంత్రం నాలుగు గంటల నుండి ఆరు గంటల వరకు జరిగినట్లు ఆయన తెలిపారు. సమావేశం ముందు హిందూ సమ్మేళన సభకు వచ్చిన వారితో బ్రహ్మంగారి మఠం ఐదు రోడ్ల సెంటర్ నుండి కోలాటం మరియు భజనలతో ప్రాంగణం చేరుకుంటున్నట్టు తెలిపారు. సభలో మొదటగా సాంస్కృతిక కార్యక్రమాలు అనంతరం వక్తల ప్రసంగాలు ఉంటాయని ఆయన తెలిపారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

### కారును ఢీకొన్న కంటైనర్ ఇద్దరు దుర్మరణం

**మదనపల్లెక్రైమ్, నవంబర్ 26 ప్రభాతవార్త.**




చెన్నై ముంబై జాతీయ రహదారిపై బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు. దీంతో రెండు కుటుంబాల్లో విషాదఛాయలు అలముకున్నాయి. ములకలచెరువు పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లె పట్టణం సప్తగిరి నగర్ లో నివాసం ఉంటున్న రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ వెంకటరమణ (65), నీరుగట్టువారిపల్లిలో నివాస ముంటున్న వెంకటరమణ సోదరుని కుమారుడు రాజశేఖర్ (30) లు అనంతపురం మండలం, సాపిరెడ్డివారి పల్లిలో జరుగుతున్న బంధువుల వివాహానికి మంగళవారం రాత్రి కారులో వెళ్లారు. బుధవారం ఉదయం వివాహనంతరం తిరిగి అదే కారులో స్వగ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యంలోని వేపూరికోట, బురకాయలకోట మధ్యలో వీరి కారును అనంతపురం వైపు వెళుతున్న కంటైనర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కాగా అందులో ఉన్న వెంకటరమణ, రాజశేఖర్ లు సంఘటనా స్థలంలోని దుర్మరణం పాలయ్యారు. సమాచారం అందుకున్న ములకలచెరువు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా రిటైర్డ్ కండక్టర్ వెంకటరమణ కు భార్య ఇందిరమ్మ, కుమారుడు నవీన్ కుమార్, హరిత లు ఉన్నారు. మరో మృతుడు రాజశేఖర్ కు భార్య రాధ, కుమార్తె వైష్ణవి, కుమారుడు కార్తీక్ లు ఉన్నారు. రెండు కుటుంబాల్లో నెలకొన్న విషాదం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన వెంకటరమణ, రాజశేఖర్ కుటుంబాల్లో విషాదం నెలకొంది. తమ కుటుంబ పెద్దలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని వార్త తెలియగానే కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆసుపత్రి చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. వీరిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. ములకలచెరువు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**బద్వేలు అర్బన్, నవంబర్ 26(ప్రభాతవార్త):**




కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా చేపట్టిన 4 లేబర్ కోడ్‌లను ఏకపక్షంగా తక్షణమే రద్దు చేయాలని కోరుతూ బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పాత మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన ఈ కార్యక్రమంలో లేబర్ కోడ్ల అమలుకై ఇచ్చిన ప్రతులను వారు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ కో కన్వీర్ కొండయ్య మాట్లాడుతూ లేబర్ కోడ్ల వలన కార్మికుల సంఘాలు సుదీర్ఘ పోరాటాల ద్వారా కష్టపడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు నిర్వీర్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలను నిర్మించడంలో కార్మిక సంఘాలు అన్ని సంఘాలతో కలుపుకుని పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ నాయకులు ఓబులేసు శ్యాంప్రవీణ్, సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## గొడవ చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**బి. కొత్తకోట నవంబర్ 26 ప్రభాతవార్త :**

తాహసీల్దార్ కార్యాలయంలో మద్యం సేవించి అధికారులపై అసభ్యకరంగా వ్యవహరించి గొడవ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో వెలుగు చూసింది. బి.కొత్తకోట తాహసీల్దార్ కార్యాలయంలో బుధవారం దేగానిపల్లికి చెందిన ఆంజనేయ రెడ్డి మద్యం మత్తులో ఆఫీసులో ప్రవేశించి పాశం వీధి వీఆర్వో రజినీకాంత్‌పై గొడవకు వెళ్లి అతని వద్ద ఉన్న ఆఫీస్ రికార్డులను బలవంతంగా లాక్కొని మరియు అసభ్యకరంగా తిట్టి వారి విధులకు ఆటంకం కలిగించాడు. ఈ విషయమై తాహసీల్దార్ బాబజాన్ కార్యాలయంలో విధులకు ఆటంకం కలిగించిన ఆంజనేయ రెడ్డి పై బి.కొత్తకోట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

**పెద్దమండెం నవంబర్ 26 ప్రభాతవార్త**



రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బుధవారం మండల విద్యాశాఖ అధికారులు విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు బస్టాండ్ కోడలిలో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1946లో నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం ఆవిర్భవించింది అప్పటినుండి ఈ దినోత్సవాన్ని జరుపుకోవాలని 2015 నవంబర్ 26 నుండి ప్రభుత్వం గెజిట్ విడుదల చేసి రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటుంది బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపుదిద్ది దేశంలో లౌకిక సామ్యవాద స్వతంత్ర స్వేచ్ఛగ భారతీయులు జీవించాలని రెండు సంవత్సరాలకు పైగా రాజ్యాంగాన్ని అంబేద్కర్ గారు రాసి జాతికి అంకితం చేశారు రాజ్యాంగం గురించి ఎంఈఓ మనోహర్ రామకృష్ణుడు విద్యార్థులకు వివరించి రాజ్యాంగ విధివిధానాలను తెలియజేశారు ఈ కార్యక్రమం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పురాతన ఆలయాల అభివృద్ధికి చర్యలు

**గాలివీడు, నవంబర్ 26(ప్రభాతవార్త):**



మండలంలోని పురాతన ఆలయాల అభివృద్ధికి దేవాదాయ, ధర్మాదాయ శాఖ చర్యలు తీసుకుంటుందని దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శివయ్య పేర్కొన్నారు. బుధవారం నూలివీడు దేవరకొండ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, అరవీడు దొన కొండ గంగమ్మ దేవాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన దేవాలయాలను రిజిస్ట్రేషన్, పబ్లికేషన్ చేయుటకు దేవాదాయ శాఖ సత్వర చర్యలు తీసుకుంటుందన్నారు. అనంతరం ఆయన మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో పురాతన ఆలయాలను పరిశీలించి ఆలయాల స్థితిగతులను, అర్చకులు, గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.

## విద్యార్థుల ఎదుగుదలలోనే విజయం

**గాలివీడు, నవంబర్ 26(ప్రభాతవార్త):**



విద్యార్థులు అత్యుత్తమ నైపుణ్యాలతో చదువులో రాణించి, ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే ఉపాధ్యాయులు తన వృత్తిలో విజయం సాధించినట్లని ఎంఈఓ-1 పి.నాగరాజు ఉద్ఘాటించారు. మండలంలోని వెలిగల్లు హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఉపాధ్యాయులు కల్యాణి, హేమలత, శైలజ, శరత్‌చంద్ర బదిలీ కావడంతో వీరికి జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ టిఎస్ మహబూబ్‌బాషా, స్కూల్ కమిటీ చైర్మన్ సుబ్బయ్యలు ఏర్పాటు చేసిన సన్మానసభలో పాల్గొన్న ఎంఈఓ-1 మాట్లాడుతూ ఉపాధ్యాయులు పిల్లల ద్వారా సాధించిన విజయాలను కొనియాడారు. విద్యార్థుల అభివృద్ధికి అంకితభావంతో పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ2 వి.శ్రీనివాసులు, హెచ్ఎం సుబ్రమణ్యం, పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన కడప పార్లమెంటరీ కార్యదర్శి

**పులివెందుల నవంబర్ 26 ప్రభాత వార్త :**



మంత్రి నారా లోకేష్‌ను బుధవారం కడప పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జ మైసురారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. పులివెందుల నియోజకవర్గంలోని తన సొంత మండలమైన వేముల మండల అభివృద్ధికి సంబంధించి పలు విషయాల మీద నారా లోకేష్ బాబుతో చర్చించడం జరిగింది. జూనియర్ కాలేజీ మరియు ఐటిఐ కాలేజీలో సౌకర్యాలు అభివృద్ధి కావాల్సినటువంటి మౌలిక వసతులు కల్పన మరియు వెటర్నటి హాస్పిటల్ అభివృద్ధికి సంబంధించిన విషయాల మీద చర్చించారు. అదేవిధంగా వేముల మండలంలో పలు గ్రామాలలో అత్యధికంగా ముస్లింలు ఉన్నారు కాబట్టి వారికి న్యాయం చేసే విధంగా వేముల మండలం ముస్లిం సోదరుల కోరిక మేరకు షాది ఖానా నిర్మించి ఇవ్వవలసిందిగా కోరగా లోకేష్ బాబు సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా ప్రభుత్వానికి కొంతమంది అధికారులు చెడ్డ పేరు తేస్తున్నారని చెప్పడంతో లోకేష్ బాబు గారు సంబంధిత అధికారుల పై విచారణ జరిపి సంబంధిత అధికారుల మీద చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది.

## శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయమునకు భారీ విరాళం

**పెనగలూరు నవంబర్ 26 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో ఉన్నటువంటి పెనగలూరు గ్రామ పంచాయతీ వినాయక నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మి గణపతి దేవాలయం భూమి పూజ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు. అనంతరం ఆలయ నిర్మాణ నికి వైస్ ప్రెసిడెంట్ మరియు వైయస్ఆర్‌సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవూరి చిన్న వెంగల్‌రెడ్డి ఐదు లక్షల రూపాయలని విరాళంగా అందించారు మరియు ఆలయం మూల విరాట్ విగ్రహం నీ కూడా ఆయన విరాళంగా ప్రకటించడం జరిగింది.

## 4 లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

**జమ్మలమడుగు, నవంబరు 26, ప్రభాతవార్త:**
లేబర్ కోడ్‌లు కార్మిక వ్యతిరేకమని, కార్పొరేట్ సంస్థలకు మాత్రమే మేలు చేస్తాయని వాటిని రద్దు చేయాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జమ్మలమడుగు యూనియన్ ప్రెసిడెంట్ నరసింహం, ప్రధాన కార్యదర్శి డీవీ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయం ఎదుట జరిగిన భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలో ఆయన మాట్లాడుతూ రెగ్యులర్ ఉద్యోగాల బదులు ప్రభుత్వం ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ద్వారా హైర్ అండ్ ఫైర్ విధానం తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వ రంగంలో బ్యాంకుల్లో అప్రెంటీస్, తాత్కాలిక నియామకాలు పెరిగాయన్నారు. సమ్మెకు నోటీసు 14 రోజుల నుంచి 60 రోజులకు పెంచి కన్సిలియేషన్, ఆర్బిట్రేషన్ పేరుతో కాలయాపన చేసి సమ్మె హక్కును నిర్వీర్యం చేస్తున్నారన్నారు. గ్రీవెన్స్ రెడ్రెసల్ కమిటీలకు, వర్క్స్ కమిటీలకు ఛైర్మన్ యాజమాన్య ప్రతినిధి ఉంటే కార్మికులకు న్యాయం దక్కుతుందా అని ప్రశ్నించారు. ప్రభుత్వం మహిళలకు రాత్రిపూట పని చేయడానికి అవకాశం ఇచ్చి వారి భద్రతకు పూచీ పడకుండా కార్పొరేట్లకు బానిసలుగా మారుస్తున్నారన్నారు. సామాజిక భద్రతపై మాటలు మాని, అందరికీ పాత పెన్షన్ స్కీం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 14 ఏళ్ల పిల్లలను ట్రేడ్ యూనియన్ సభ్యులుగా చేర్చుకునే అవకాశం ఇవ్వడం బాల కార్మిక వ్యవస్థను పరోక్షంగా ప్రోత్సహించడమన్నారు. అసంఘటిత రంగ యూనియన్ నాయకుల్లో కనీసం 50 శాతం ఆ సంస్థ కార్మికులే అయి ఉండాలనే నిబంధనతో సంఘాలను దెబ్బ కొట్టాలని చూస్తున్నారన్నారు. ఎల్ఐసీలో 86 శాతం మంది ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్న తమ యూనియన్ ఏఐఐఈఏకు తక్షణం గుర్తింపు ఇవ్వాలన్నారు. వివాదాస్పదమైన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వారు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ట్రెజరర్ శ్రీహరి నాయక్, కార్యాలయ సిబ్బంది జనార్ధనయ్య, మునయ్య, బ్రహ్మయ్య, దావూద్ బాషా, నాగరాజు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

### బండలాగుడు పోటీలను ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జ్




**ఒంటిమిట్ట నవంబరు.26(ప్రభాత వార్త)**
ఒంటిమిట్ట మండలం ఒంటిమిట్ట పంచాయతీ పెద్దకొత్తపల్లి గ్రామంలో వెలసిన అభయాంజనేయ స్వామి తృతీయ వార్షికోత్సవ సందర్భంగా గ్రామస్తులు బుధవారం బండలాగుడు పోటీలు నిర్వహించడం జరిగింది. గ్రామస్తుల, నాయకుల ఆహ్వానం మేరకు రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చమర్తి. జగన్ మోహన్ రాజు ఆ గ్రామానికి ఆహ్వానితులయ్యారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల .నరసింహారెడ్డి, ఏ వన్ కాంట్రాక్టర్ ఎస్. వెంకటరమణ నేతృత్వంలో గ్రామస్తులు ఇన్చార్జికు పూలమాలలతో, బాణా సంచాలతో ఆలయం వద్దకు ఆహ్వానించడం జరిగింది. అనంతరం ఆయన అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అభయాంజనేయ స్వామి తృతీయ వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్తులు నిర్వహించిన బండలాగుడు పోటీలను ప్రారంభించాడు. వేడుకలలో పాల్గొని కాసేపు వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట జడ్పిటిసి అద్దలూరి. ముద్దుకృష్ణారెడ్డి, కొత్తపల్లి. బొబ్బిలి రాయుడు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కష్టపడితే మంచి ఫలితాలు సాధించవచ్చు



**లక్కిరెడ్డిపల్లి; నవంబర్ 26, ప్రభాతవార్త**
కష్టపడి చదివితే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చు అని ఎంఈఓ చక్రా నాయక్ పేర్కొన్నారు బుధవారం లక్కిరెడ్డిపల్లి లోని ఎస్సీ బీసీ వసతి గృహాలు నాయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్తులు పరిశీలన ఆయన పరిశీలించారు హాస్టల్లో సరైన విద్యార్థులు వసతులు కల్పించలేదని ప్రభుత్వం అందించిన పెట్టెలు ఒకటి కూడా సరిగా లేదని ఎస్సీ హాస్టల్లో 10 మంది విద్యార్థులు బీసీ హాస్టల్ లో 30 మంది విద్యార్థులు ట్యూటర్ లేక ప్రైవేటు. క్లాసులకు వెళుతున్నామని విద్యార్థులు ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లారు. గత ఏడాది మంచి ఫలితాలు సాధించామని ఈ ఏడాది ఇంతవరకు ట్యూటర్ పెట్టలేదని ప్రైవేట్ గా డబ్బులు ఇచ్చి ట్యూషన్ కి వెళ్తున్నామని విద్యార్థులు ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లారు దీంతో ఎంఈఓ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని విద్యార్థులకు తెలిపారు అంతేకాకుండా హాస్టల్లో వసతులు వంటలు పిల్లలకు సక్రంగా పెట్టాలని సిబ్బందికి సూచించారు మౌలిక వసతులు కల్పనలో వార్డెన్లు చర్యలు తీసుకోవాలన్నారు ప్రతి విద్యార్థులతో ఆయన మాట్లాడి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

### జిల్లా గ్రంథాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళి..



**కడప కార్పొరేషన్ నవంబర్ 26 ప్రభాతవార్త:**
రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని కడప జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యస్. అమీరుద్దీన్ ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం గ్రంథాలయం అధికారులు సిబ్బంది కలిసి భారత రాజ్యంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రరియన్ ఎలిశెట్టి పవన్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ పి.రాజకుమార్, రికార్డు అసిస్టెంట్ ఇబ్రం సాహెబ్, గౌస్, రాంప్రతాప్, శేఖర్ పాఠకులు పాల్గొన్నారు.

### శ్రీచైతన్య స్కూల్‌లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**మదనపల్లెక్రైం, నవంబర్ 26 ప్రభాతవార్త :**
మదనపల్లెలోని శ్రీ చైతన్యస్కూల్‌లో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏఐఎం సురేష్, ఆర్ఐ శ్రీధర్‌లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడం, శాసనసభ వ్యవస్థపై అవగాహన కల్పించడం ధ్యేయంతో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ముఖ్యమంత్రి, గవర్నర్,స్పీకర్, ప్రతిపక్ష నేతలు, శాసనసభ పాత్రదారులుగా వ్యవహరించి మాక్ అసెంబ్లీ వాతావరణాన్ని సృష్టించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్యంపై అవగాహన, సమస్యల పరిష్కారం నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ప్రదాన ఉద్దేశమన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ నూర్, సి ఇన్‌చార్జ్ వెంకటేష్, సోషల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాక్ అసెంబ్లీని నిర్వహిస్తున్న దృశ్యం

## వెలుగుస్కూల్ మోహన్‌రెడ్డికి సేవారత్న అవార్డు



అవార్డు ప్రధానం చేస్తున్న దృశ్యం

**మదనపల్లె, నవంబర్ 26 ప్రభాతవార్త :**
దశాబ్దాల కాలంగా సమాజ సేవ చేస్తూ విభిన్న ప్రతిభావంతులకు, పేద బలహీన వర్గాలకు సేవలు అందిస్తున్న వెలుగుస్కూల్ వ్యవస్థాపకులు ఉదయమోహన్‌రెడ్డికి సేవారత్న అవార్డు అందజేశారు. బుధవారం న్యూఢిల్లీలో అంబేద్కర్ పూలే ఫౌండేషన్ వారు జరిపిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ఆయనకు సేవారత్న అవార్డును అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎఫ్ వ్యవస్థాపకులు, మాజీ మంత్రి పరసారత్నం, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దుగ్గుమల్ల ప్రసాద్‌రావు, మాజీ మంత్రి మారప్ప, ఐఎఎస్ పరుసురాములు పాల్గొన్నారు. ఉదయమోహన్‌రెడ్డికి సేవారత్న అవార్డు రావడం పట్ల పలువురు అభినందిస్తున్నారు.

## రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



**కడప, నవంబర్ 26 ప్రభాతవార్త :**
అన్నదాతల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పంచ సూత్రాలు, సాగు విధానంలో తీసుకువస్తున్న వినూత్న మార్పులపై రైతులకు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రైతన్నా.. మీకోసం" కార్యక్రమంలో భాగంగా.. మూడవ రోజు బుధవారం జిల్లాలోని వల్లూరు మండలం టిజి పల్లెలో రైతుల ఇంటి వెళ్లి రైతు సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించిన కరపత్రాలను ఆయాన రైతులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రైతన్నా మీ కోసం కార్యక్రమం ద్వారా 3వ రోజు వరకు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 1,20,932 మంది రైతు కుటుంబాలను సందర్శించడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ, సబ్సిడీ విత్తనాల పంపిణీ తదితర అంశాలతో పాటు.. ప్రస్తుత రబీ సీజన్లో ఎదురయ్యే సవాళ్ళను ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై రైతులతో చర్చించారు. నర్సరీల ఏర్పాటు, సబ్సిడీలు, మైక్రో ఇరిగేషన్ పథకాలు, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు సహకారం వంటి చర్యలతో ఉద్యానవన శాఖ రైతులకు అండగా నిలుస్తోందని అంతర్జాతీయ మార్కెట్లో ఉద్యాన పంటలకు ఉన్న భారీ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎగుమతుల అవకాశాలను కూడా అందిస్తుందన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రిమాండ్ ఖైదీల్లో సత్ప్రవర్తనకు కృషి

### జిల్లా జైళ్ల అధికారి రవిబాబు

**మదనపల్లెక్రైమ్, నవంబర్ 26 ప్రభాతవార్త**



రిమాండ్ ఖైదీల్లో సత్ప్రవర్తన తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా జైళ్ళ అధికారి రవిబాబు అన్నారు. బుధవారం మదనపల్లెలోని స్పెషల్ సబ్ జైలును ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూఅడ్మినిస్ట్రేషన్ ను మెరుగుపరచి ఖైదీలకు ప్రభుత్వం అందించే సదుపాయాలు కల్పిస్తామన్నారు. జైలు సూపరిండెంట్ లక్ష్మణరావుతో కలిసి జైలర్ల కోటర్స్, జైలు ప్రహరీ గోడ, రక్షణ ఫెన్సింగ్, సీసీ కెమెరాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం బేరక్ లలోని ఖైదీలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినత్సవం



**బద్వేలు అర్బన్, నవంబర్ 26( ప్రభాత వార్త):**
పట్టణంలోని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద 76వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు ఓపిస్వి ప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగం అమలు జరిగి 76 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా నేటికి ప్రజలందరికీ మానవహక్కులు అమలు జరగడం లేదన్నారు. మహనీయుల ఆశయ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గురుమూర్తి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యదాతదంగా అమలు జరిగితేనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో పూలేఅంబేద్కర్ రాజ్యాధికార సమితి నాయకులు పిచ్చయ్య, కేవీపీఎస్ నాయకులు జకరయ్య, నాగిపోగు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పతి జీవరాశికి గుండెచప్పుడు భారత రాజ్యాంగం

**పీలేరు నవంబర్ 26 ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని కలికిరి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు మలతోటి నరేష్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదించగా ,1950 జనవరి 26వ తేదీన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ తన ఆరోగ్యం క్షీణించిన ప్రాణాన్ని పణంగా పెట్టి 2 సంవత్సరాల 11నెలల 18 రోజులు ఎంతో శ్రమించి రాజ్యాంగాన్ని భారత దేశ ప్రజలకు అందించారని, అన్ని వర్గాల సంక్షేమ,అభ్యున్నతి, అభివృద్ధిని కాంక్షించి రాజ్యాంగ గ్రంధాన్ని రచించి భారత జాతికి అంకితం చేసి భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి బాబా సాహెబ్ డాక్టర్ అంబేడ్కర్ అని, భారతీయ జీవన గమనాన్ని ప్రతిబింబించే విలువైన సాధనమే మన రాజ్యాంగమని రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అని వీరు కొనియాడారు కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జీవిత చరిత్రను విద్యార్థులకు పాఠ్యాంశంగా పొందుపరచాలని వీరు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# జన నేత జగనన్న కోసం జన నీరాజనాలు

**పులివెందుల నవంబర్ 26 ప్రభాతవార్త :**
జన నేత జగనన్న కోసం జనం నీరాజనాలు పట్టారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం పులివెందులలో రెండో రోజు ఆశీర్వాదాలు, పరామర్శలతో బిజీ బిజీగా పర్యటన సాగింది . జగనన్నను కలవడానికి ప్రజలు భారీగా తరలివచ్చారు. పట్టణంలోని తన నివాసంలో 76 వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి త్యాగ మూర్తులకు నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనకు స్వేచ్ఛ, సమానతల కూడిన రాజ్యాంగాన్ని దేశం నలుమూ లల నుంచి 400 మంది పైగా మేధావులు భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని అత్యంత శక్తివంతమైన రాజ్యాంగాన్ని లిఖించి తద్వారా బలమైన ప్రజాస్వామ్య దేశంగా ప్రపంచంలో ఏర్పడేలా చేశారన్నారు.

**పలు కుటుంబాలను పరామర్శించిన జగన్..**
లింగాల మాజీ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఆధ్వర్యంలో అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం వేముల మండలం వేల్పుల గ్రామంలోని వైసీపీ నేత రామలింగారెడ్డి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం క్యాంప్ కార్యాలయం నకు చేరుకుని ప్రజా దర్బార్ నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్ జగన్ వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి వారి సమస్యలను తెలియజేశారు. ప్రతి ఒక్కరికి ఆప్యాయంగా పలకరించి వీటిని పరిష్కరించేలా చూడాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి సూచించారు.మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ ఆపాలని వైసీపీ ప్రభుత్వం చేపట్టిన కోటి సంతకాల పుస్తకంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంతకం చేశారు.



## ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**రాయచోటి, నవంబర్ 26, ప్రభాతవార్త :**



ప్రజాస్వామ్యంలో దేశ పౌరులకు మార్గదర్శకాన్ని సూచించేదే రాజ్యాంగం అని రాజ్యాంగంలోని పీఠికను ప్రతి ఒక్కరు చదివి అర్థం చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో 76 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు లు జ్యోతి ప్రజ్వలన చేసి,పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ మన దేశంలోని సాంస్కృతిక, భాషల, తదితర వైవిధ్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని తయారు చేసుకున్నామని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు రాజ్యాంగ పీఠికను చదువుతూ, కార్యక్రమానికి హాజరైన వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్ కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర అవార్డులు రావడం హర్షణీయం



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**పీలేరు నవంబర్ 26 ప్రభాతవార్త:**
ప్రభుత్వ వైద్యశాలకు "కాయకల్ప" రాష్ట్ర అవార్డు, "స్వచ్ఛ ఆంధ్ర" స్వర్ణాంధ్ర కింద అవార్డు రావడం హర్షినియమని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి కోటపల్లి బాబురెడ్డి తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో బుధవారం రోగులకు పది మంచాలతో పాటు బెడ్లు, శానిటేషన్ చేసి పరిశుభ్రంగా ఉంచిన కార్మికులకు టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో వారికి బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాయకల్ప, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర మరియు జిల్లా అవార్డులు రావడం సంతోషకరమని, అలాగే ప్రభుత్వాసుపత్రిలో బెడ్ల కొరత ఉండడంతో పది మంచాలతో పాటు బెడ్లు దిండ్లు, దుప్పట్లు, రోగులకు అందించడం, శానిటేషన్ మహిళా కార్మికులకు చీరలు వితరణ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్ రెడ్డి, ఏం సి చైర్మన్ పురం రామమూర్తి, పీలేరు డిపో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి, పీలేరు పట్టణ అధ్యక్షులు దలవాయి సురేష్ కుమార్ రెడ్డి, పంచాయతీ ఈవో బ్రహ్మానందరెడ్డి, డా సరస్వతమ్మ, అలియాస్ కంచి సూరి, శ్రీఅంకాలమ్మ ఆలయ చైర్మన్ కోడి రామకృష్ణారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర,ప్రముఖ నాయకులు పోలిశెట్టి సురేంద్ర, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి. రచయిత, కవి అబ్దుల్ ఖాదర్, టిడిపి సీనియర్ నాయకులు జయచంద్రారెడ్డి అలియాస్ జయన్న, కోటపల్లి యువ నాయకులు గుర్రం నరేష్ కుమార్ రెడ్డి,దేవి రెడ్డి వెంకటరమణారెడ్డి, రైతు డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, పీలేరు నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి స్పోర్ట్స్ మల్లి, మైనార్టీ నాయకులు అతిక షఫీ, అత్తార్ చాంద్ బాషా, మహిళా నాయకురాలు రమాదేవి, బందార్లపల్లి సురేందర్ రెడ్డి, కేజిఎన్ రెడ్డి భాష, నల్లారి రియాజ్, ఫైరోజ్ , సలీం టిడిపి మహిళా కార్యకర్త షమ, రెడ్డి ముని, చెన్నారెడ్డి కాలనీ హరి, రాజీవ్ నగర్ కాలనీ ఎర్ర శీను, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రహమతుల్లా, కోటపల్లి పురుషోత్తం రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రభుత్వాసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవుడు మన్యం భూములను విడిపించండి

**కేవీ పల్లె, నవంబర్ 26 ప్రభాతవార్త:**



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

మండలంలో దాదాపు 25 ఎకరాల దేవుడు మాన్యం భూములను యదేచ్ఛగా కబ్జాలు చేసి వ్యాపారాలు చేసిన సంఘటనలు జరిగాయని వీటి పైన విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని సిపిఐ పీలేరు నియోజవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కార్యాలయంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా టిఎల్ వెంకటేష్ మాట్లాడుతూ మఠంపల్లి గ్రామపంచాయతీలో జాతీయ రహదారికి కూతవేటు దూరంలో ఉన్న శ్రీరామస్వామి దేవుని మన్యం భూములను అదే గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి మన్యం భూములను వదలకుండా అక్రమంగా కబ్జాలు చేసి వ్యాపారాలు చేసుకుని రామాంజనేయ స్వాములకే శతగోపం పెట్టారన్నారు వీటన్నిటి పైన విచారణ జరిపించి, ఆక్రమించి అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకొని దేవుని మన్యం భూములు కాపాడి భూమిలేని దేవుని మన్యం సాగు చేసుకుంటున్నా వారికి న్యాయం చేయాలన్నారు. స్పందించిన మంత్రి ఓఎస్‌డిని విచారణ జరిపించి నివేదిక పంపించాలని ఆదేశించారు.

## హరిజనవాడ గ్రామాల అభివృద్ధికి సహకరిస్తా

**సుండుపల్లి,నవంబర్ 26,ప్రభాతవార్త :**



మండల పరిధిలోని పో లిమేరపల్లి గ్రామపంచాయతీ ఎర్రగుట్ట హరిజనవాడ గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరై గ్రామ దేవాల యం నందు సీతారాముల విగ్రహ ప్రతిష్టలో పాల్గొని ప్రత్యేక పూజలు అభిషే కాలు నిర్వహించిన రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు. హరిజనవాడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడతామని, వారి సమస్యలు పరి ష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఓట్ల కోసం కాకుండా ప్రతి హరిజ నవాడలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా దృష్టి సారిస్తామని రాజంపే ట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మహేష్ రాజు, సుండుపల్లె క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ బాబు నాయుడు, శివరామ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, గ్రామ అధ్యక్షుడు జనార్దన్ రాజు, ప్రధాన కార్యదర్శి గిరిబాబు, బిజెపి నాయకులు వెంకటరామరాజు, ఎస్సీ నాయకులు ప్రసాద్, నరేష్, సుబ్బరామ, అంజి, శంకర్ పాల్గొన్నారు.

## ఘనంగా నూతన విగ్రహ ప్రతిష్ట

**సిద్ధవటం, నవంబర్ 26 ప్రభాతవార్త**



శ్రీశైల దక్షిణ ముఖ ద్వారంగా పేరుగాంచిన సిద్ధవటం పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బాల బ్రహ్మేశ్వర ఆలయ ప్రాంగణంలో బుధవారం గణపతి, సుబ్రమణ్యం స్వామి, అయ్యప్ప స్వాముల నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభోవపేతంగా జరిగింది. ఆలయ అర్చకులు రంగయ్య శాస్త్రి మాట్లాడుతూ నూతన విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా, యంత్ర ప్రతిష్ట, తులా లగ్న పుష్పరాంశమున స్వామివారి విగ్రహా ప్రతి,ష్ట, ప్రాణ ప్రతిష్ట, హోమాలు, బలిహారణము, మహా పూర్ణాహుతి, కలశ ద్వాసన, గో దర్శనము, జ్వాలా దర్శనము, అర్చన, మహా మంగళహారతి తీర్థ ప్రసాదాల విదియోగం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. అతికారి కృష్ణ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ మాట్లాడుతూ సిద్ధవటం ఎంతో మహిమగల పుణ్యక్షేత్రమని, ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప నూతన విగ్రహా ప్రతిష్ట ఏర్పాటు చేయడం ప్రతి ఏటా అయ్యప్ప స్వాముల మాల ధరిస్తున్న భక్తులకు ఎంతో ఉపయోగకరం అన్నారు. ఈ కార్యక్రమంలో రంగయ్య శాస్త్రి శిష్య బృందం, గురు స్వామి సుబ్బరాయుడు, ఆవుల నాగేంద్ర, మేస్త్రి శ్రీనివాసులరెడ్డి పి గంగయ్య, విజయ్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## రాజంపేటలో ఘనంగా స్కంద షష్టి వేడుకలు

**రాజంపేట, నవంబర్26 ప్రభాతవార్త**



పట్టణంలో బుధవారం సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. స్కంద షష్టి పురస్కరించుకుని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక ఈడిగపాలెం లోని బాలసుబ్రమణ్య స్వామి ఆలయంలో స్పంద షష్టి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామికి వైభవంగా అభిషేకాలను చేశారు. స్థానిక అమ్మవారి శాలలో ఆలయ పురోహితుడు నరసింహస్వామి స్కంద షష్టిని పురస్కరించుకొని వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి వైభవంగా పంచామృత అభిషేకాలను నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున సుబ్రహ్మణ్య స్వామికి అష్టోత్తర అర్చనలను చేయించుకున్నారు. ఎక్కువగా మహిళా భక్తులు స్కంద షష్టి వేడుకల్లో పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం...

**ఖాజీపేట, నవంబర్ 26, ప్రభాతవార్త:**



రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ జిల్లా శాఖ పిలుపు మేరకు 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఎస్టియు ఏపీ ఖాజీపేట మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాలలో విజేతలుగా నిలిచిన వారికి మెమెంటోలు, మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారి2 పి.సత్యనాగరాజు, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలికోన్నత ,కె.జి.బి.వి.సోషియల్ స్టడీస్ టీచర్స్ ఎస్టియు ఏపీ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి పి.ఓబన్న , జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.వెంకటరామిరెడ్డి, జిల్లా ఆర్థిక కమిటీ సభ్యుడు ఎస్.కరీముల్ల, జిల్లా మహిళా కమిటీ సభ్యురాలు సి.పద్మ మండల అధ్యక్షుడు యం.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జె.సుబ్బారెడ్డి, ఆర్థిక కార్యదర్శి యం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ అమలు దినోత్సవం

**పీలేరు నవంబర్ 26 ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ అమలు దినోత్సవం ను కలికిరి మండలం కలికిరి గ్రామం అంబేద్కర్ విగ్రహం దగ్గర మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి హరి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగా దినోత్సవం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఎన్టి రమణ మాల మహానాడు మండల అధ్యక్షుడు సతీష్ సురేష్ ఎం సహదేవయ్య జవహర్ రహిమాన్ గణేష్ నరేష్ జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షురాలు కాకి గీతాంజలి హరి సుభద్ర రత్నమ్మ పాల్గొన్నారు.


